


www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 282 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శుక్రు వారం 16-05- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00



పుల్వామాలో కాల్పుల మోత..

## ముగ్గురు టెర్రరిస్టులు

# ఖతం

- అవంతిపురాలో భద్రతా దళాల ఆపరేషన్ సక్సెస్
- నాదెర్ త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు నిఘా వర్గాల సమాచారం
- ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి కార్డన్ సెర్చ్ ప్రారంభించిన భద్రతా దళాలు
- ఇరు వర్గాల మధ్య కొనసాగుతున్న కాల్పులు

2వ పేజీలో...

న్యూఢిల్లీ,మే15 : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వం లోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నా రా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నిం చింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేది కపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమ యం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉ ంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థు లపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లా రు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేష న్ దాఖలు చేసినట్లు- తెలపగా..



కంచెగచ్చిబౌలి భూముల్లో..

## పర్యావరణం

# పునరుద్ధరించండి

2వ పేజీలో...

- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం



పాక్ నుంచి అణ్వాయుధాలను

## స్వాధీనం చేసుకోవలసిందే

అంతర్జాతీయ అణుశక్తి సంస్థను కోరిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్

"ఆపరేషన్ సిందూర్" అనంతరం చేపట్టిన శ్రీనగర్ పర్యటన

పహల్గాం మృతులకు సంతాపం

శ్రీనగర్ ఆర్మీ శిబిరంలోని జవాన్లతో మాటా మంతి

ఉగ్రవాద పోరులో మీ పోరాటం ప్రశంసనీయమన్న రక్షణ మంత్రి

2వ పేజీలో...



పాక్ అదుపులో..

## 21 రోజులపాటు

# నరకం

కళ్లకు గంతలు కట్టి మాటలతో హింస




- త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు
- 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, 86 గదుల వసతి సముదాయాన్ని ప్రారంభించిన సీఎం

వైభవంగా ప్రారంభమైన

# సరస్వతీ పుష్కరాలు

2వ పేజీలో...



వరంగల్ ప్రతినిధి: "వై ద్యో నారాయణో హరీ అన్నారు పెద్ద లు "అంటే వైద్యుడు దేవుడితో సమా నమని కొలుస్తుంటారు రోగులు. జనా నికి కాలునొచ్చిన, కన్ను నొచ్చినా, క డుపు నొచ్చినా శరీరంలో ఓ అవయం ఇబ్బంది పెట్టి మనిషిని భయంపెట్టినా బతుకుపై ఆశతో వైద్యులను సంప్ర దిస్తూ ఉంటారు వైద్యుల వద్ద ఎలాంటి తప్పుడు సమాచారాన్ని ఇవ్వకుండా శరీరంలో ఏ ఇబ్బంది ఉన్న ఆ ఇబ్బం దిని చెప్పుకొని ఉ పశమనాన్ని పొందు తుంటారు అందుకు రోగి మనసేరిగి వైద్యులు పలు సూచనలతో పాటు రోగం నయం కావడానికి కావలసిన మందులను ఇచ్చి పంపుతారు అని ప్రతితి. కానీ రోజులు మారిపోయాయి కార్పొరేట్ ఆసుపత్రులు నియంత్రణ ను దాటి విచ్చలవిడిగా రోగులను జల గల్లా పీల్చి పిప్పి చేస్తున్నారన్న అప్ర ఖ్యాత నెలకొంది. వైద్యాన్ని వృత్తి కంటే అత్యుత్తమమైన సేవగా భావించిన పరిస్థితి నుండి మారిపోయి పూర్తిగా డబ్బు మాయం అయిపోయిందని ప్రజల వాపోతున్నారు. వైద్యవృత్తి నా నాటికి ప్రజల్లో పలుచబడి అనేక వి మర్శలను ఎదుర్కొంటుంది. హనుమ కొండ , వరంగల్ జిల్లాలలోని కొంత మంది డాక్టర్లు వృత్తి చాటున రోగుల



2వ పేజీలో...

నియంత్రణలేని


## ప్రైవేట్

# ఆస్పత్రులు

పరీక్షల పేరుతో రోగుల నిలువు దోపిడీ

- 'ఆపరేషన్ సిందూర్'తో మార్మోగిపోయిన కల్నల్ సోఫియా ఖురేషీ పేరు
- ఆమెపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షా
- హైకోర్టు ఆదేశాలతో ఆయనపై కేసు కూడా నమోదు
- హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మంత్రి
- ఆయన తీరును తప్పుపట్టిన న్యాయస్థానం
- ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని సూచన

ఢిల్లీ,: భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తల నేపథ్యం లో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి మీడియాకు వివరాలు వెల్లడిం చిన సైనికాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశిస్తూ మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రి కున్వర్ విజయ్ షా అనుచిత వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ మాట్లాడిన ఆయన ఉగ్రవాదు లు మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారని...



కల్నల్ సోఫియా ఖురేషీపై మంత్రి వ్యాఖ్యలపై

## సుప్రీంకోర్టు

2వ పేజీలో...

# ఆగ్రహం

# పుల్వామాలో కాల్పుల మోత..



ఢిల్లీ,: జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఈ ఉదయం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దక్షిణ కశ్మీర్‌లోని అవంతిపురా పరిధిలోని నాదేర్ త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న నిఘా సమాచారం భద్రతా దళాలకు అందింది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు గురువారం తెల్లవారుజామున ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి నిర్బంధ తనిఖీ ఆపరేషన్ (కార్డన్

మొదటిపేజీ తరువాయి...

సెర్చ్) ప్రారంభించాయి. తనిఖీలు జరుగుతున్న క్రమంలో ఒకచోట దాక్కున్న ఉగ్రవాదులు ఒక్కసారిగా భద్రతా సిబ్బందిపై కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ప్రతిగా కాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య కొంతసేపు భీకరంగా కాల్పులు కొనసాగాయి. ఈ క్రమంలో భద్రతా దళాల కాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమైనట్లు సమాచారం. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఎంతమంది ఉగ్రవాదులున్నారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, మిగిలిన ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు వెల్లడించారు. స్థానికులను అప్రమత్తం చేసి, ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచనలు జారీ చేశారు.

# కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి

మొదటిపేజీ తరువాయి...

ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ- సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విదితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

# పాక్ నుంచి అణ్వాయుధాలను స్వాధీనం చేసుకోవలసిందే



శ్రీనగర్ :బాధ్యతారాహిత్యంగా ఉండే పాకిస్థాన్ వద్ద ఉన్న అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా..? అని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రపంచాన్ని ప్రశ్నించారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పాక్ నుంచి అణ్వాయుధాలను తీసుకొని పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నేటి ఉదయం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో రాజ్ నాథ్ పర్యటించారు. ఆయనకు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత దళాలు నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" అనంతరం ఆయన చేపట్టిన తొలి పర్యటన ఇది. ఈ పర్యటనలో రక్షణ మంత్రి భారత సాయుధ దళాల సిద్ధతను సమీక్షించారు. పాక్ సరిహద్దుల్లో పడిన షెల్స్‌ను పరిశీలించారు. అనంతరం శ్రీనగర్ లోని ఆర్మీ 15 కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి

మొదటిపేజీ తరువాయి...

జవాన్లతో ముచ్చటించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. టెర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్మెంట్ అని పేర్కొన్నారు. భారత్ పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఉగ్రవాద పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు నేను వందనం చేస్తున్నానని అన్నారు.. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన పౌరులకూ నివాళులు అర్పిస్తున్నానని అంటూ గాయపడిన జవాన్లు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను "భారత వైమానిక దళాల అతిపెద్ద ప్రతీకార చర్య"గా అభివర్ణించిన రాజనాథ్ సింగ్, ఉగ్రవాదాన్ని నివారించేందుకు అవసరమైతే ఏ స్థాయికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉగ్రవాదులను అక్కడ అడ్డుకోవాలంటే పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ఆపాలని ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన సరస్వతీ పుష్కరాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,: తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే త్రివేణి సంగమం వద్ద ఈ పుష్కర వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుష్కరాల్లో పాల్గొన్నారు.గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్ఠించిన 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 86 గదుల నూతన వసతి సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించడంతో సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కర కాలం ఆరంభమైనప్పటికీ, కాళేశ్వరం ఆలయ అర్చకుల సూచన మేరకు గురువారం సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడం మొదలుపెట్టారు. గురువారం వేకువజామున 5.44 గంటలకు శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద సరస్వతి సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పుష్కరాలు ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగుతాయి. పుష్కరాల సందర్భంగా


మొదటిపేజీ తరువాయి...



ప్రతిరోజూ సాయంత్రం 6.45 గంటల నుంచి 7.35 గంటల వరకు సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాల హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో పాటు వివిధ కళా, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. భక్తుల వసతి కోసం రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలిక టెంట్ సిటీని కూడా నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో భక్తులకు తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, స్నానఘట్టాల నిర్మాణం, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ వంటి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. పుష్కరాల సమయంలో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది భక్తులు వస్తారని దేవాదాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



# నియంత్రణలేని ప్రైవేట్ ఆస్పత్రులు




మొదటిపేజీ తరువాయి...

ను గుల్ల చేస్తూ జలగల వలె రక్తాన్ని పీల్చుగా తింటున్నారని జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శరీరం లో ఏర్పడిన ఏదో చిన్న ఇబ్బందితో ఆసుపత్రికి వెళితే పరీక్షల పేరుతో వేలకు వేలు గుంజి జేబులు ఖాళీ చేసి ఇంటికి పంపే వైనం ఆస్పత్రిలో చోటు చేసుకుంటుందని జిల్లా ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కాలు నొప్పితో ఆసుపత్రికి వెళితే రక్త పరీక్ష , మూత్ర పరీక్ష లాంటి ఎన్నో రకాల పరీక్షలు చేసి చివరికి ఏమీ లేదని తేల్చి డబ్బు లను గుంజే పరిస్థితి కార్పొరేట్ ఆసుప త్రిలో చోటు చేసుకుంటున్నా.తెలిసో తెలియకో జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రులలో కాలు పెట్టాలంటేనే జడ్చుకునే పరిస్థితి తయారయిందని జిల్లా ప్రజలకు విమర్శిస్తున్నారు. జిల్లాలో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల వ్యవహారం గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా ప్రజలతో ఎన్నో రకాలైన విమర్శలను ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రులలో వారి వ్యవహారాలు వాటి పద్ధతులను మార్చుకున్న పరిస్థితి కనిపించడం లేదంటున్నారు. కొన్ని ఆసుపత్రులు రోగులకు చెల్లిపోయిన మందులను ఇచ్చి మోసం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి తోడు కార్పొరేట్ ఆసుపత్రులు జిల్లాలోని ఆర్‌ఎంపీలను పిఆర్వోలుగా మార్చుకొని రోగాలను తీసుకువచ్చిన పిఆర్ఓ లకు రాయితీలను ఇస్తూ రోగులను పీల్చిపెప్పి చేస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. రోగిని తీసుకవచ్చిన పి ఆర్ ఓ కు ఓపి మొదలు పరీక్షలు సీటు స్కానింగ్ ఎమ్మారై స్కానింగ్ తో పాటు ఎన్నో రకాలైన వాటిలో రాయితీలను కల్పించి దోచుకుంటున్న చర్యలు కొనసాగుతున్నాయి. వీటిని నియంత్రించే చర్యలు జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చేపట్టడం లేదని జిల్లా ప్రజలు విమర్శిస్తున్నారు కార్పోరేట్ ఆసుపత్రులతో జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మామూళ్లకు ఆశపడి వాటిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు అన్న ఆందోళన జిల్లా ప్రజల వ్యక్తం చేస్తున్నారు పరీక్షల పేరుతో నిలువు దోపిడి : కార్పొరేట్ ఆసుపత్రిలో అడగు పెడితే చాలు రోగిని జలగల్లా మారి రక్తాన్ని పీల్చగా తింటున్నారని రోగుల బంధువులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.శరీరంలోని ఏ చిన్న అవయవంతో బాధపడి కార్పొరేట్ ఆసుపత్రిలో అడుగుపెడితే సంచుల్లో డబ్బులు తెచ్చి జేబుల్లో మందులు కొనుక్కోపోయే దుస్థితి ఏర్పడిందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే చిన్న చిన్న ఇబ్బందులకు రోగులను 10 20,000 బిల్లులు వేసి రోగులను కార్పొరేట్ ఆసుపత్రులు దోచుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగి చేరిన సమయానికి ఎలాంటి పరీక్షలు అవసరం లేకున్నా ఆసుపత్రికి డబ్బులు రావాలన్నా ఆశతో కార్పొరేట్ ఆసుపత్రిలో యాజమాన్యాలు పలు రకాల పరీక్షలు స్కానింగ్ లతో రోగిని నిలువు దోపిడీ చేస్తున్నారని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. ప్రతిదానికి ఒక రేట్ ను నిర్ణయించుకొని ఎక్కువ మొత్తంలో రోగుల వద్దనుండి దండుకుంటున్న వైనం జిల్లాలో చోటు చేసుకుంటుందని ప్రజలు వాపోతున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఏమో కానీ రోగుల కుటుంబాలను బజారునపడేస్తున్నాయి అన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్పొరేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి అధిక ఫీజులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ,మే15 : పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని ఆ వర్గాలు వెల్లడించాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారని సమాచారం. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు- కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు- భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

# జూన్ 2న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం..



హైదరాబాద్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన యువ కవుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి ప్రకటించింది. తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరగనున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణ జీవనశైలి విశిష్టతను చాటి చెప్పడంతో పాటు యువతలో సాహితీ స్పృహను, చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ యువ కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తాత్వికతను, చరిత్రక నేపథ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని, సౌభ్రాతృత్వాన్ని, సహనశీలతను, సమగ్రతను, సమాజంలో ఉండే సమిష్టితత్వాన్ని ప్రతిబింబించేలా యువ కవులు తమ కలాలకు పదును పెట్టాలని కవిత పిలుపునిచ్చారు.

పాల్గొన దలచిన కవులు, కవయిత్రులు 35 ఏళ్ల లోపువారు అయి ఉండాలి. తెలుగు, హిందీ ఇంగ్లీష్, ఉర్దూలలో కవితలు వినిపించవచ్చు. నమోదు చేయించుకోవడానికి కవులు తమ వివరాలతో ఈ నెల 26 లోపు kavitha.telangana@gmail.comకు మెయిల్ చేయాలి.కవులు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ చరిత్రను, పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాలని

## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ నేల మీద అనేక గొప్ప కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా సామాజంలో చైతన్యాన్ని రగిలించారని, ఆ పరంపరను కొనసాగించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గోల్కొండ కవుల సంచిక ద్వారా సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ రచయితలు, కవులు, కవయిత్రుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారని, ఆ స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. అయితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహిత్యానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు. దాశరథి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే, జానపదానికి గౌరవం దక్కడం కోసం జీవితాంతం కృషి చేసిన బిరుదురాజు శత జయంతి కు రాష్ట్ర ప్రభుత్వం కనీస గౌరవం ఇవ్వలేదని, గొప్ప కవులు, కళాకారులు సమాజానికి చేసిన సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో కవులు కాంచనపల్లి, వనపట్ల సుబ్బయ్య, ఘనపురం దేవేందర్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్ రావు, మనోజ్ గౌడ్, లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టల్లో కూంబింగ్.. తేనెటీగల దాడిలో సీఆర్పీఎఫ్ శునకం మృతి

బీజాపూర్: చత్తీస్‌ఘడ్‌లోని కర్రెగుట్టల్లో జరిగిన కూంబింగ్ ఆపరేషన్ సమయంలో.. సీఆర్పీఎఫ్‌కు చెందిన రోలో అనే రెండేళ్ల ఆడ కుక్క మృతిచెందింది. యాంటీ నక్సల్ ఆపరేషన్‌లో తేనటీగలు జరిపిన దాడి వల్ల ఆ శునకం ప్రాణాలు కోల్పోయింది. తేనటీగలు సుమారు రెండు వందల సార్లు కరిచినట్లు అధికారులు గుర్తించారు. 21 రోజుల పాటు యాంటీ నక్సల్ ఆపరేషన్ జరిగింది. అయితే మే 11వ తేదీన ఆ ఆపరేషన్ నిలిపివేశారు. ఏప్రిల్ 27వ తేదీన రోలో స్నిఫర్ డాగ్.. తేనటీగల దాడిలో చనిపోయింది. ఆపరేషన్ సమయంలో పేలుడు పదార్థాలు, ఐఈడీలను గుర్తించేందుకు రోలో శునకాన్ని వాడారు. మరణానంతరం ఆ శునకానికి మెడల్ ఇస్తున్నట్లు సీఆర్పీఎఫ్ డీజీ ప్రకటించారు. కర్రెగుట్ట ఆపరేషన్‌ను సీఆర్పీఎఫ్, చత్తీస్‌ఘడ పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు. 31 మంది మావోయిస్టులు ఆ ఆపరేషన్‌లో హతమయ్యారు. నక్సల్స్‌కు భారీ దెబ్బ తగిలింది. చత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్, తెలంగాణలోని ములుగు జిల్లా మధ్యలో కర్రెగుట్టలున్నాయి. ఇక్కడ ఉన్న దట్టమైన అడవుల్లో పలు రకాల వన్య మృగాలు ఉన్నాయి.

## కల్నల్ సోఫియా ఖురేషిపై మంత్రి వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి...

వాళ్ల మతానికి చెందిన సోదరిని ప్రధాని మోదీ సైనిక విమానంలో పాక్‌కు పంపించి పాఠం నేర్పించారని అన్నారు. అయితే, కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశిస్తూ విజయ్ షా చేసిన ఈ వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారాన్ని రేపాయి. హైకోర్టు ఆదేశాలతో ఆయనపై కేసు కూడా నమోదైంది. తాజాగా ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై మంత్రి విజయ్ షా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, మంత్రి పిటిషన్‌ను రేపు (శుక్రవారం) విచారించేందుకు అంగీకరించిన కోర్టు... ఆయన తీరును తప్పుపట్టింది. "ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండి" అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అటు మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ (NCW) కూడా మండిపడిన విషయం తెలిసిందే. బాధ్యతగల పదవుల్లో ఉండి దేశానికి రక్షణ కల్పిస్తున్న మహిళా అధికారుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేసింది. సాయుధ బలగాల్లో పనిచేసే అధికారుల పట్ల ప్రతి ఒక్కరు గౌరవప్రదంగా వ్యవహరించాలని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి15:** రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణలతో కలిసి పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని, మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటుచేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని బోయపల్లి రోడ్ నుండి తాండూర్ వరకు, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి హనుమాన్ విగ్రహం వరకు, నస్పూర్లోని కృష్ణకాలనీ నుండి దొరగారిపల్లె వరకు సర్వీస్ రోడ్లు నిర్మించాలని, లక్షెట్టిపేటలోని ఆంధ్రబోర్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు, కోటపల్లి మండలంలో, జన్నారం మండలంలో చింతగూడ, పొనకల్, బస్టాండ్ ప్రాంతాలలో, ఇందారం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ప్రమాదాల నివారణలో భాగంగా లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తా నుండి మేదరివాడ, టి.టి.డి. కళ్యాణమండపం, రైల్వేస్టేషన్, లక్ష్మిటాకీస్ చౌరస్తా లలో సిగ్నల్స్, రేడియమ్స్ ఏర్పాటు చేయాలని, వారానికి ఒకరోజు వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టాలని, జిల్లాలోని ప్రతి వైన్స్, బార్-రెస్టారెంట్ల వద్ద పార్కింగ్ స్థలము ఉండేలా చర్యలు తీసుకోవాలని, మార్కెట్ ఏరియాలో వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలి

### మండల ప్రత్యేక అధికారి వెంకట్



**జననినాదం,సిర్పూర్(యు), కెరమెరి15:** గ్రామాల్లో నీటి ఎద్దడి, నీటి సరఫరా లో అంతరాయం కలవకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి వెంకట్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వేసవికాలం కావడంతో తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన టువంటి రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు తాగునీటి సౌకర్యంతో పాటు, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ముందస్తు చర్యలో భాగంగా ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి కూలీలకు కూలి డబ్బులను సకాలంలో చెల్లించేందుకు ఉపాధి సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అంజద్ పాషా, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, వివిధ జిపి లకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు మాత్రమే రాజీవ్ యువ వికాసం రుణాలు ఇవ్వాలి

### అనర్హులకు రుణాలు మంజూరు చేస్తే ఊరుకోం

### తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక చందన్ షావ్



**జననినాదం,జైనూర్,మే 15:** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఇచ్చే రుణాల్లో నిరుపేదలకు రుణాలు మంజూరు చేయాలని కొమరం భీం అసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక చందన్ షావ్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లోని నిరుపేదలకు రుణాలు మంజూర అయ్యేలా ప్రజాప్రతితులు అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత వెనుకబడిన నిరు పేదలు ఉన్నారని,రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అధికారులు ఇష్ట రాజ్యాంగా సెలక్షన్ చేస్తే నిరసనలు,ఉద్యమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అనాహార్వులకు రుణాలు మంజూరు కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రుణాల మంజుల కోసం సిబిల్ స్కోర్ పెట్టవద్దని నేరుగా రుణాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిబిల్ స్కోర్ ఉన్నవారికి రుణాలు ఇస్తామని అధికారులు చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలకు సిబిల్ స్కోర్ ఏం అవసరమని అన్నారు. రుణాల మంజూరు లో నిరుపేద ప్రజలకు నిరుద్యోగులకు న్యాయం జరిగేలా రుణాలు మంజూరు చేయాలనిఆయన డిమాండ్ చేశారు.

## నైపుణ్యాలను గుర్తించేందుకు సమ్మర్ క్యాంప్ ఎంత ఉపయోగకరం

### మండల విద్యాధికారి ఆడే ప్రకాష్



**జననినాదం,సిర్పూర్(యు), కెరమెరి15:** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు సమ్మర్ క్యాంప్ ఎంతో ఉపయోగకరంగా ఉందని మండల విద్యాధికారి ఆడే ప్రకాష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మే ఒకటవ తేదీ నుండి మే 15 వరకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో మండలంలోని గోయగామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోయాగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. 15 రోజుల పాటు విద్యార్థులు నేర్చుకున్న అంశాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రదర్శన చేపట్టారు.15 రోజులపాటు కరాటే, ఇండో ర్ గేమ్స్ తో పాటు ఇతర విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలను గుర్తించడం జరిగింది. 15 రోజుల శిక్షణలో భాగంగా విద్యార్థులు నేర్చుకున్న అంశాల పట్ల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు ఎం రమేష్ గారు ఇన్స్ట్రక్టర్స్ గీతా, గీతా, శశికళ , స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి15:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ తో పాటు ఎంసెట్ కోచింగ్ (కార్పొరేట్) ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివి 10వ తరగతి వార్షిక పరీక్షలలో 7 జి.పి.ఎ. ఆపై ఫలితాలు సాధించిన షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగలు/వెనుకబడిన తరగతులు/ఈ బి సి/ మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు ఈ నెల 17వ తేదీ నుండి 31వ తేదీ లోగా ఆన్లైన్లో %ఃషఃష.వశ్రీఖఅస్త్రుఋఖవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 10వ తరగతిలో మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగలు/వెనుకబడిన తరగతులు/ఈ బి సి/ మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రవేశం కల్పించబడుతుందని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశానిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథరావ్.



**జననినాదం,జైనూర్,మే15:** జైనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాత్ రావు అన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ విశ్వనాత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు ఆదాయం వివరాలను మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు మార్కెట్ గోదాంల వద్ద సిసి రోడ్లు నిర్మించాలని ఆయన అన్నారు. వ్యాపారులు లైసెన్సులు రెన్యువల్ కాకుంటే చేయించాలని లైసెన్సు లేకుండా ఎవరు కూడా రైతుల నుండి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే నిఘా పెట్టాలని, లైసెన్స్ లేని వ్యాపారులు కొనుగోలు చెప్పే వారిపై చర్యలు తీసుకోవాలని చైర్మన్ కోరారు. తదితర విషయాలపై మార్కెట్ కమిటీ సభ్యుల సమక్షంలో చర్చించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జై వంతరావు, ఉట్నూర్ సహకార చైర్మన్ సామ ప్రభాకర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్విక్ అహ్మద్, ఏడిఏ వెంకట్, జైనూర్ మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంద్ర శేకు, జా దవ్ లోకేందర్, మడావి లింగు, తొడసం రాధాబాయి, మడవి కృష్ణ, ఆత్రం లచ్చు,ఆత్రం భుజంగరావు, మార్కెట్ కమిటీ ఉద్యోగి మధు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గంభీ రావుపేటలో గుడుంబా పట్టివేత



జన్ననినాదం,తిర్యాణి 15: తిర్యాణి మండలంలోని గంభీ రావుపేట గ్రామ శివారులో గురువారం గుడుంబా నవరం పై దాడి చేసి పట్టుకున్నట్లు తిర్యాణి ఎస్ ఐ ఎంబడి శ్రీకాంత్ తెలిపారు. గంభీ రావు పేట గ్రామానికి చెందిన దర్వాజుల రాయమల్లు అనే వ్యక్తి గుడుంబా కాస్తుండగా పట్టుకోవడం జరిగిందని, అట్టి వ్యక్తి దగ్గర 2.25 లీటర్ల గుడుంబాను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా భీమారం తిర్యాణి సమీపంలో సైతం దేవుసాని శంకర్ కు చెందిన టాటా ఏసీ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో దాదాపు 25 లీటర్ల గుడుంబా ఉండగా అట్టి వ్యక్తిని విచారించాగా ఆ గుడుంబా గంభీరావుపేటకు చెందిన బింగి లక్ష్మిదిగా తెలిపారు. దీంతో వాహనంలో గల టేకం కిషన్ దేవుసాని శంకర్, బింగి లక్ష్మీ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## వంతెనలా పూర్తికి కృషి చేయాలి

### కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన

### మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్

**జననినాదం,సిర్పూర్(యు), కెరమెరి15:** మండలంలోని అనార్ పల్లి, లక్మాపూర్ పెండింగ్ వంతెన పనులను పూర్తిచేయాలనిమానవ హక్కుల కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్ గురువారం కలెక్టర్ వెంకటేష్ దొత్రే ను కలిసి వినతి పత్రం అందజేశారు. వంతెన పనులు నిలిచిపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, సత్వరమే పనులను ప్రారంభించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వంతెనలు పూర్తి కాకపోవడంతో అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఎన్నో ఏళ్లుగా కరెన్జీవాడ బోరిలాల్ గూడా, జనకాపూర్ అందుగూడ , గొండ్ గూడ ప్రజలు వర్షాకాలంలో వాగులు ఉప్పొంగడంతో ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ విన్నవించారు. కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా వైస్ చైర్మన్ నైతం మోహన్, జిల్లా జాయింట్ సెక్రెటరీ నైతం భానుచందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చౌరే మహేష్, అసిఫాబాద్ మండల వైస్ చైర్మన్ కొండ శశాంక్ ఉన్నారు.

## ఘనంగా గాడ్ బోరికార్ పెర్సాపెన్ ఊరేగింపు



జననినాదం,నార్నూర్ మే15: నార్నూర్ మండలం లోని ధనుగూడ గ్రామంలో వైశాఖ మాసం సందర్భంగా గాడ్ బోరికర్ పర్సాపెన్ ఉచ్చవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసుల ఆచారం ప్రకారం చనిపోయిన తమ బంధువులకు బేతాళుకు దేవుడు దగ్గర వెళ్లి తమ మొక్కలను చెల్లించుకుని స్వర్గస్తులైన వారి ఆత్మకు శాంతి కలగాలని వారు మొక్కులు చెల్లించుకున్నారు. గాడ్ బోరేకర్ పెర్సప్పెన్ ను ఆదివాసులు తమ తరతరాలు నుండి వంశపరంగా వస్తున్న సంస్కఅతి సంప్రదాయాన్ని నేటి యువతరం కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాడ్ బోరేకర్ పెర్సా పెన్ కటోడ పెందూర్ భీమ్రావు, పెందుర్ మాధవరావు, పటేల్ పేందూర్ యాదవ్ రావ్, పేందూరు దాది రావు, పెందుర్ రఘు, గ్రామ పటేల్ పేందూర్ శ్యామ్ రావు, పేందూర్ ఫక్రు, మడవి మడావి మోతీరామ్, మేశ్రం బోజ్జు, పెందూర్ మాణిక్ రావు, మాజీ ఎంపీటీసీ పెందూరు కృష్ణ, పెందూర్ భుజంగరావు, సుర్పం దుంధిరావు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఒక్కో కాండం.. మహిమాన్విత జ్వలితం..!

- కాండాలను అవపోసన పట్టే ప్రక్రియలో వేద పండితులు
- ఆ మంత్ర ప్రభావం, అతీత శక్తితో తీర్థాన్ని ఒడిసి పడుతున్నవైనం
- పక్కా గణాంకాలతో యాగశాలలో హోమ గుండాల నిర్మాణం
- అత్యంత సుందరంగా ముస్తాబు కానున్న మిథిలా, పంచముఖి ప్రాంగణాలు
- మరో రెండు రోజుల్లోనే రజతోత్సవ వేడుకల ఆగమనం
- పదకొండు రోజులుగా రామాయణ పారాయణంలో విశిష్ట వేద సేవకులు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి15:** వానర, వరాహ, గరుడ, నరసింహ, హయగ్రీవ.. పంచావతారాల అద్భుత దేవుడు పంచముఖి ఆంజనేయ స్వామి. ముక్కోటి దేవతల ఆశీస్సులు చూరగొన్న శక్తిమంతుడు హనుమాన్. కోరిన కోర్కెలు తీర్చే వరదాయుడిగా కీర్తి ప్రతిష్టలు కలిగి ఉన్న మహిమ గల స్వామి ఆంజనేయుడు. లోక కళ్యాణార్థం కొలువుదీరిన ఆ అభయాంజనేయ స్వామి రజతోత్సవాలు మరికొన్ని రోజుల్లో సమీపిస్తున్నాయంటే ఎగిరి గంతెయ్యం! అదిగో ఆ మహత్తర, మహోజ్వల మహోత్సవాలు మరో నాలుగు రోజుల్లోనే కళ్ళెదుట సాక్షాత్కారం కానున్నాయి. ఆ మహాద్భుత క్షణాలు.. ఘడియలను నెమరు వేసుకుంటేనే తనువంతా భక్తి ప్రపత్తులతో పరవశించి పోతోంది. తన్మయత్వం చెందుతోంది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకూ కన్నుల పండువగా తిలకించే రజతోత్సవ మహోత్సవాలు ఆవిష్కృతం అవుతున్న శుభ తరుణమిది..మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం ఇప్పుడు కొత్త శోభ సంతరించుకుంది. పూర్తిగా హనుమాన్ దీక్ష స్వాముల జై శ్రీరామ్ నినాదాల హోరు ఒకవైపు అయితే.. రజతోత్సవ వేడుకల ఆడంబరం మరోవైపు సమాంతరంగా సాగుతున్నాయి. మందమర్రి పట్టణ, ఆలయ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించే రజతోత్సవ వేడుకలు సర్వత్రా హర్షించదగ్గ రీతిలో కనువిందు చేయనున్నాయి. సుదర్శన యాగం, సర్వ రోగ, నక్షత్ర దోష నివారణ యాగం, వివిదేష్టి సహిత యజ్ఞాల నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతోంటే సొంత ఇంట్లో వేడుక లాగా అనిపిస్తోంది. కాగా వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణంతో పాటు పంచముఖి సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోనూ పలు ఏర్పాట్లు చేస్తున్నారు. హనుమాన్ దీక్ష స్వాములు, వేడుకలకు హాజరయ్యే అతిథులు, వేద పండితులకు పాఠశాల ప్రాంగణంలో భోజన వసతి కల్పిస్తున్నారు.

### కాండాల సారం.. అతీయ శక్తివంత తీర్థం...!

మహాద్భుత శ్లోకాలు, మహిమాన్వితమైన వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం ఆధ్యాత్మిక శోభతో భాసిల్లుతోంద ఇప్పటికే పదకొండు రోజుల నుండి చారిత్రక ఇతిహాసమైన రామాయణ పారాయణం చేయడం మొదలు పెట్టారు వేద పండితులు. ప్రత్యేకంగా కరీంనగర్ నుండి వచ్చిన వేద పండితులు పంచముఖి సన్నిధిలో రామాయణ పారాయణ కార్యంలో నిమగ్నమై ఉన్నారు. సుందరకాండ, బాలకాండలను పఠిస్తూ, పారాయణం చేస్తూ.. ఆ శ్లోకాల మంత్రశక్తిని తీర్థంతో అట్టి పెడుతున్నారంటే రజతోత్సవ వేడుకలకు ఎంతటి ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. సాధారణ రోజుల్లో ఇచ్చే తీర్థం లాగే అయినప్పటికీ ఇక్కడ రామాయణ పారాయణాన్ని రంగరించిన మహోన్నత మంత్ర శక్తి తీర్థం ఇదన్న మాట..! ఈ తీర్థాన్ని రజతోత్సవ వేడుకల చివరి రోజైన హనుమజ్జయంతి నాడు మహా కుంభ సంప్రోక్షణం చేయనున్నారు.



### విరామం ఎరుగని ఏర్పాట్లు..!

శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవ వేడుకలు సమీపిస్తున్న కొద్దీ ఆలయ అర్చకులు ఒకింత కలవర మొదలైంది. అయినప్పటికీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన స్థానాచార్యులు గోవర్ధనగిరి అనంతచారీ, కుమారాచార్యులు, నవీన్, డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు విరామం ఎరుగక ఆయా పనులను పర్యవేక్షిస్తున్నారు. మందమర్రి పట్టణ చరిత్రలో చిర, స్థిరస్థాయిగా నిలిచిపోయే మహోజ్వల ఘట్టం కావడంతో.. కార్యక్రమ విజయవంతం పైనే దృష్టి నిలిపారు. నిర్థిష్టమైన సమయాల్లో పూజలు, యాగాలు.. సమాంతరంగా అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దేనికి కొదువ లేకుండా.. ప్రతిష్టాత్మక స్థాయిలో మహోత్సవాల నిర్వహణ బాధ్యతలను భుజ స్కంధాలపై వేసుకున్నారు ఆలయ అర్చకులు. ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్త దివంగత కలకుంట్ల సురేందర్ రావు కుటుంబ సభ్యుల సహకారంతో ఈ రజతోత్సవ వేడుకలు అత్యంత ముచ్చటగా, వైభవోపేతంగా జరపాలని తలపెట్టడం విశేషం.

## క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలి

**కఠోర సాధనతో లక్ష్యం వైపు ప్రయాణించాలి**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**జననినాదం,ఉట్నూర్ 15:** లక్ష్యసాధన కోసం కఠోర శ్రమ చేస్తూ,ఉన్నత లక్ష్యాల వైపు ప్రయాణించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ మైదానంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.చదువుతోనే మన తలరాతలు మారుతాయని,ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకొవాలని అన్నారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలన్నారు.గొప్ప లక్ష్యాలను పెట్టుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. చదువుకునే విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు.అనంతరం హార్టికల్చర్ ద్వారా మామిడిపండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి అంబాజీ, ఏపీఓ(పివిటిజీ) మెస్రం మనోహర్, పీజీ హెచ్ఎం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భాస్కర్, జిల్లా గిరిజన క్రీడా అధికారి పార్థసారథి, పిడిలు, కోచ్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనం పరిశుభ్రత పై కమిషనర్ ప్రత్యేక దృష్టి

**స్వయంగా మొక్కలు ట్రిమ్మింగ్ చేసిన కమిషనర్**

**తెల్లవారుజామున వార్డుల సందర్శన**

**సిబ్బంది కి సూచనలు.. పట్టణ ప్రజలు సహకరించాలి**

హుజురాబాద్: మే 15:హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో పచ్చదనంపై కమిషనర్ కే సమ్మయ్య ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతిరోజు తెల్లవారుజామునే వార్డుల్లో తిరుగుతూ పర్యవేక్షిస్తున్నారు. కార్మికులు, సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలిస్తూ సూచనలు చేస్తున్నారు.మునిసిపల్ పన్నుల వసూళ్ల విషయంలో కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని సిబ్బంది సహకారంతో 100% వసూళ్లను రాబట్టారు. రాష్ట్రంలోనే హుజూరాబాద్ మునిసిపాలిటీని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నుండి మునిసిపాలిటీకి వచ్చే 15 వ ఆర్థిక సంఘం, కేంద్ర నిధులు రావడానికి మార్గం సుగమమైంది. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా తడి–పొడి చెత్త పై అవగాహన కోసం పట్టణం లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి పట్టణంలోని మహిళ గ్రూపు లు, ప్రజలు, విద్యార్థుల తో సెమినార్ ద్వారా చైతన్యం కలిగించారు. స్థానిక ప్రభుత్వ హైస్కూలు మైదానంలో నెల రోజులపాటు పిల్లల కోసం సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. నిత్యం ఒక దాత ద్వారా గుడ్డు, అరటిపండు పిల్లలకు అందజేస్తూ క్యారమ్, చెస్, హాకీ, కబడ్డీ, వాలీబాల్ ఇతర క్రీడల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. హుజూరాబాద్ పట్టణాన్ని హరితహారం, పరిశుభ్రత లో అగ్రభాగాన నిలపాలనే సంకల్పంతో నిత్యం వార్డుల్లో తెల్లవారుజామున సందర్శిస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం గా ఉంచడం, గతంలో రోడ్లపై పెట్టిన మొక్కలను వేసవిలో నీళ్లు పెట్టి రక్షించడం ద్వారా పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీళ్లు పడుతూ అన్ని వార్డుల్లో వేసవి కాలంలో చెట్లను కాపాడుతున్నారు. గురువారం పోలీస్ స్టేషన్ ఏరియా, టెలిఫోన్



ఎక్స్ఛేంజ్ ఏరియా తదితర ప్రధాన వీధుల్లో సిబ్బంది తో కలసి పర్యవేక్షణ చేశారు. స్వయంగా రోడ్లపై ఉన్న చెట్లను ట్రిమ్మింగ్ చేశారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం పై సిబ్బందికి సూచనలు చేశారు. పట్టణం లో మోడల్ చెరువు, గుండ్ల చెరువులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ప్రజలు సహకరించాలి..మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య : హుజూరాబాద్ లో పారిశుద్ధ్య, పచ్చదనం నిర్వహణకు ప్రజలు సహకరించాలి. వేసవిలో మొక్కలను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. పట్టణవాసులు తమ ఇళ్ళ ముందు ఉన్న మొక్కలకు ఉదయం, సాయంత్రం నీళ్లు పోయాలి. పట్టణంలో అన్ని వీధుల్లోనూ వచ్చే వానాకాలంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాల్సి ఉంది. అలాగే పారిశుద్ధ్యం కూడా నిర్వహించాలి. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. చెత్తను డ్రైనేజీల్లో వేయరాదు. వర్షాకాలం వస్తున్నందున ముందు జాగ్రత్తగా.. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి. లేకుంటే దోమల బెడద ఎక్కువ ఏ అవకాశం ఉంది. అంటురోగాలు ప్రభలే ప్రమాదం కూడా ఉంది. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలి. ప్రతి వీధికి చెత్త సేకరించే వాహనం వస్తోంది. అందులోనే చెత్త వెయ్యాలి. సమిష్టి కృషితో పారిశుద్ధ్య నిర్వహణ విజయవంతం అవుతుందని సమ్మయ్య పేర్కొన్నారు.

# వానకాలం ప్రణాళిక ఖరారు

**ఆదిలాబాద్ జిల్లాలో 5.85 లక్షల ఎకరాల్లో సాగు**

**పత్తి 4.40 లక్షల ఎకరాలు.. స్వల్పంగా పెరగనున్న విస్తీర్ణం**



ఆదిలాబాద్, మే 15: ఆదిలాబాద్ జిల్లా వానకాలం సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు తయారు చేశారు. 5,85,350 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. గతేడాది వానకాలంలో 5,79,124 ఎకరాల్లో పంటలు సాగవగా.. ఈ ఏడాది విస్తీర్ణం స్వల్పంగా 6,226 ఎకరాల్లో పెరిగింది. ఎప్పటి లాగే పత్తి పంట అధికంగా 4.40 లక్షల ఎకరాల్లో సాగవుతున్నది. గతేడాది 4.36 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయగా.. ఈ ఏడాది 4 వేల ఎకరాల వరకు విస్తీర్ణం పెరగనుంది. సోయా 62,500, కంది 55వేలు, మక్క 2300, జొన్న 16 వేలు, వరి 1900, పెసర 550, మినుములు 550 ఎకరాలు, ఇతర పంటలు 250 ఎకరాల్లో సాగవుతాయని అంచనా వేశారు. గతేడాదితో పోల్చితే సోయా 2500, కంది 2500 తగ్గంది. మక్క 8 వేల ఎకరాల్లో పెరిగింది. ఇతర పంటలు దాదాపుగా గతేడాది మాదిరిగానే ఉన్నాయి.

అందుబాటులో విత్తనాలు, ఎరువులు: వానకాలానికి సంబంధించి అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచుతున్న ట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. 35 వే ల మెట్రిక్ టన్నుల యూరియా, 13వేల మెట్రిక్ ట న్నుల డీఏపీ, 36 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 7వేల మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 4వేల మెట్రిక్ ట న్నుల ఎస్ఎస్పీ అవసరవుతాయని అధికారులు అంచ నా వేశారు. ప్రస్తుతం జిల్లాలో 18 వేల మెట్రిక్ టన్నుల యూరి యా, 4వేల మెట్రిక్ టన్నుల డీఏపీ, 24 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 1134 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 1071 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పీ అందుబాటులో ఉన్నాయన్నారు. 12 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు, 18725 సోయాబిన్, 21,960 కంది ప్యాకెట్లు అవసరమవుతాయని అధికారులు తెలిపారు.

## మే 20న జరిగే సార్వాత్రిక సమ్మెను జయప్రదం చేయండి



నర్సంపేట మే 14 మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని నర్సంపేటలో అన్ని కార్మికసంగాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలి నిర్వహించారు.అనంతరం ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశ్ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు గోనె యువరాజు,కొల్లూరి లక్ష్మీనారాయణ, ఎలకంటి రాజేందర్,మునేశ్వర్,సాగర్,రైతుకూలీ సంఘం నాయకులు,ఈర్ల పైడి,భూమా అశోక్, బొర్రా ఆనంద్, కడారి సురేష్,ఏఐఎఫ్టియు న్యూ నర్సంపేట పట్టణ నాయకులు మంద మల్లన్న,మెరుగు జనార్ధన్, బొల్లెన రమేష్ లు మాటడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాయడంతో పాటు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుందని విమర్శించారు.కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న జి ఎం. ఆఫీస్ టర్నింగ్ పాయింట్ ను పరిశీలించిన ఖని ఏసీపీ

**ప్రమాదాల నివారణకు టర్నింగ్ పాయింట్ మరమ్మత్తు చర్యలు**




గోదావరిఖని :రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని పట్టణం లోని సింగరేణి బి గెస్ట్ హౌస్ వద్ద గల మూల మలుపు పాయింట్ వద్ద తరుచు ప్రమాదాలు జరుగడం వలన వాహనాల దారులు ప్రాణాలు కోల్పోవడం, గాయల పాలుకావడం, వాహనాలు దెబ్బతినడం జరుగుతుంది కావున రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలు మరియు రామగుండం ఎ మ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలోచనల ప్రకారం ప్రమాదాల నివారణ ప్రజల వాహనదారుల రక్షణ, సురక్షితంగా వారి వారి గమ్య స్థానాలకు చేరేలాగా చేయడం లో భాగంగా మూల మలుపు వద్ద చేయవలసిన మార్పులు, మరమ్మాత్తులు, నిర్మాణం ల గురించి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, మరియు ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి ఒక నివేదిక ఉన్నత అధికారులకు ఇవ్వడం జరుగుతుంది అని ఏసీపీ తెలిపారు.

# మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**70 లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం**

పెద్దపల్లి ప్రతినిధి: మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమై న విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్ర మంలో నిరాదరణలో ఉన్న 50 వయోవృద్ధులుహొ మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యత ను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని



నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాలరావుతో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి శోభ, కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ రేట్ల తగ్గింపు అనివార్యం..!

## - తగ్గుతోన్న ద్రవ్యోల్బణం సూచీ
## - 13 నెలల కనిష్ట స్థాయికి టోకు ధరలు



న్యూఢిల్లీ : రుణ గ్రహీతలపై హెచ్చు వడ్డీ రేట్ల భారాన్ని తగ్గించడానికి సమయం అసన్నమయ్యింది. ఇటీవల కాలంలో ద్రవ్యోల్బణం సూచీ తగ్గుముఖం పట్టడంతో వడ్డీ రేట్లకు కోత పెట్టడానికి వీలుంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయింది. సాధారణంగా అల్ప స్థాయిలో ద్రవ్యోల్బణం, తక్కువ వడ్డీ రేట్లు జిడిపి వృద్ధికి మద్దతును అందిస్తాయి. దీంతో ప్రజల వద్ద ఆదాయాలు పెరగడంతో కొనుగోళ్లకు మద్దతు లభించనుంది. ఈ నేపథ్యంలో వడ్డీ రేట్ల తగ్గింపు అనివార్యమని నిపుణులు సూచిస్తున్నారు. బుధవారం కేంద్ర గణంకాల శాఖ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బ ణం 3.16 శాతానికి దిగివచ్చింది. ఇది 2019 జులై నాటి కనిష్ట స్థాయి. మరోవైపు టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యుపిఐ) తగ్గింది.గడిచిన ఏప్రిల్‌లో డబ్ల్యుపిఐ 0.85 శాతానికి పరిమితమై 13 నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం నెలలో ఇది 2.05 శాతంగా చోటు చేసుకుంది. ముఖ్యంగా అహార ఉత్పత్తుల ధరలు దిగిరావడమే ఇందుకు కారణం. మార్చిలో 4.66 శాతంగా ఉన్న అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం, ఏప్రిల్‌లో 2.55 శాతానికి తగ్గింది. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 3.07 శాతం నుంచి 2.62 శాతానికి దిగివచ్చింది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం ఏకంగా 0.20 శాతం నుంచి మైనస్ 2.18 శాతానికి పడిపోవడం విశేషం. ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో మార్పులు చేస్తుంది. రిటైల్, టోకు ద్రవ్యోల్బణం దిగిరావడంతో ఆర్‌బిఐ ఎంపిసి ద్రవ్య సమీక్షల్లో రెపోరేటు మరింత దిగిరానుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం లేదా 25 బేసిస్ పాయింట్లు చొప్పున మొత్తం అర శాతం తగ్గించింది. ఫలితంగా ఎట్టకేలకు రెపో రేటు 6 శాతానికి దిగివచ్చింది.దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినందున రిజర్వు బ్యాంక్ వడ్డీ రేట్లను భారీగా తగ్గించడానికి వీలుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రీసెర్చ్ ఇటీవల పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 3 శాతం దిగువకు తగ్గొచ్చని తెలిపింది. ఇదే పరిస్థితి కొనసాగితే వడ్డీ రేట్లను 125 బేసిస్ పాయింట్లు (1.25 శాతం) తగ్గించడానికి వీలుందని పేర్కొంది. జూన్-ఆగస్టు సమయంలో 75 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్ల తగ్గింపును అంచనా వేస్తున్నాము. ద్వితీయార్థంలో మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించడానికి వీలుందని పేర్కొంది.

# ఇద్దరు మిత్రులు



లింగారావుపేట అనే గ్రామంలో రాము, సోము మంచి స్నేహితులు. వాళ్ళు ఎప్పుడూ కలిసే ఉంటారు. ఒక రోజు ఉపాధ్యాయులు విహారయాత్రకు వెళ్దామని నిర్ణయించారు. ఒక్కొక్కరికి 500 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. రాము జమ చేసుకున్న డబ్బులు వెయ్యి రూపాయలు ఉన్నాయి. సోము దగ్గర 2000 రూపాయలు ఉన్నాయి. కానీ వాళ్ళమ్మ ఇంటికి సరుకులు తెమ్మని ఆ డబ్బులు ఇచ్చింది. దీంతో సోము రాముతో 'నేను రాలేను' అని చెప్పాడు. 'నువ్వు రాకపోతే నేను కూడా వెళ్లను. కానీ నాకు అది ఇష్టం లేదు. ఇద్దరం కలిసే వెళ్దాం. నా దగ్గర డబ్బులు ఉన్నాయి' అని రాము చెప్పాడు. 'సరే. అయితే, ముందు మీ ఇంటికి వెళ్దాం. మీ అమ్మనాన్నతో నీ దగ్గర డబ్బులు తీసుకున్న సంగతి చెబుతాను. కొన్ని రోజుల్లో ఆ డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని కూడా చెబుతాను. మనం ఎంత స్నేహితులమైనా చేసే ప్రతి పనీ అమ్మానాన్నతో చెప్పాలి. మా ఇంట్లో కూడా నువ్వు సాయం చేసిన సంగతి చెబుతాను. అమ్మ కొన్ని రోజుల్లో ఆ డబ్బులు సర్దుతుంది అన్న నమ్మకం నాకుంది. సరేనా!' అన్నాడు సోము.

ఇద్దరి స్నేహితుల మాటలు విన్న మాస్టారు.. 'భలే ఉన్నార్రా పిల్లలు. స్నేహితులంటే మీలా ఉండాలి. పెద్దలతో చెప్పి చేస్తా అన్నందుకు బహుమానంగా మీ ఇద్దరి విహార యాత్ర డబ్బులు నేనే ఇస్తాను' అంటూ రాము, సోముని దగ్గరకి తీసుకున్నారు. మీరు ఎప్పుడూ ఇలానే కలిసి ఉండాలని ఆశీర్వదించారు.

# కొల్చారం పోస్ట్ ఆఫీస్ ముందు ఖాతాదారుల ఆందోళన



కొల్చారం: మండలం కేంద్రమైన కొల్చారం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్లుగా జమ చేసిన డబ్బులు మాయమయ్యాయి అంటూ ఖాతాదారులు గురువారం పోస్ట్ ఆఫీస్ ముందు ఆందోళనకు దిగారు. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు పోస్ట్ ఆఫీసులో ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో, నెలనెలా డబ్బులు చెల్లించేలా రికరింగ్ డిపాజిట్ల రూపంలో పోస్ట్ ఆఫీస్ లో డబ్బులు డిపాజిట్ చేశారు. డిపాజిట్లకు సంబంధించి పోస్ట్ ఆఫీస్ సిబ్బంది నకిలీ పాస్ పుస్తకాలు ఖాతాదారులకు ఇచ్చి పోస్ట్ ఆఫీస్ లో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. దీంతో అమాయక ఖాతాదారులు తమ డబ్బులు పోస్ట్ ఆఫీస్ లో జమ చేసినట్లు నమ్మారు. తీరా నాలుగు నెలల క్రితం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన గ్రామానికి చెందిన లంబాడి రవి అనారోగ్య కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం పోస్ట్ ఆఫీస్ లో ఆడిట్ నిర్వహించగా ఆడిట్లో డిపాజిటర్ల ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయాలి ఆడిట్లో తనిఖీ చేయాలంటూ కొల్చారం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తున్న గ్రామానికి చెందిన కొత్త శేఖర్ అనే వ్యక్తి ఖాతాదారుల ఇండ్లకు వెళ్లి పాస్ పుస్తకాలు ఇతర డిపాజిట్ పత్రాలను తీసుకెళ్లినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అప్పటినుండి డిపాజిట్ పత్రాలు పాస్ పుస్తకాలు ఇవ్వాలని లేదా డబ్బులైన ఇప్పించాలని ఖాతాదారులు పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో గురువారం బాధితులందరూ పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరి ఆందోళన చేపట్టారు. వెంటనే జిల్లా అధికారులు విచారణ జరిపి బాధితులను న్యాయం చేయాలని ఖాతాదారుల డబ్బులు స్వాహా చేసిన వ్యక్తులను శిక్షించాలని కోరారు.

## నాంపల్లిలో పట్టపగలే యువకుడి దారుణ హత్య

మెహిదీపట్నం, మే 15 : హత్య కేసులో నిందితుడిగా ఉన్న యువకుడు కోర్టుకు హాజరై ఇంటికి తిరిగి వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈ ఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ బాబా నగర్‌కు చెందిన అయాన్ ఖురేషి (20) తన బావ హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు. గురువారం నాంపల్లి కోర్టులో హాజరయ్యేందుకు వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో నిలోఫర్ హోటల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు అయాన్ ఖురేసిని కత్తులతో పొడిచి పారిపోయారు. తీవ్ర గాయాలతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఘటనా స్థలాన్ని డీసీపీ శిల్పవల్లి, ఏసీపీ సంజయ్‌తో కలిసి పరిశీలించారు. హత్యకు పాల్పడ్డ వారిని పట్టుకుంటామని ఉన్నతాధికారులు తెలిపారు.

# మేడ్చల్ సొసైటీ కేంద్రం వద్ద రైతుల నిరసన



మేడ్చల్ : ఎండనక, వాననక ఆరుగాలం కష్టపడి పండించిన పంటను సొసైటీల్లో తీసుకోవడం లేదని రైతులు మేడ్చల్ సొసైటీ కేంద్రం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుక పోవడం వల్ల వడ్లు పాడవుతున్నాయన్నారు. మేడ్చల్ సొసైటీ కేంద్రంలో వడ్లు తీసుకునే ఇంచార్జ్ తో పాటు విధులు నిర్వహిస్తున్న వారు ఏదో ఒక సాకు చూపి వడ్లను తీసుకోవడం లేదని, వారి చేతులు తడిపితేనే వడ్లు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ కేంద్రం వద్దకు వచ్చిన మేడ్చల్ అగ్రికల్చర్ అధికారిని అర్చన ను రైతులు నిలదీశారు. పక్క జిల్లాల్లో ఇలాంటి ఇబ్బందులు ఏమీ లేవని, ఇక్కడే ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏ ఓ రైతులతో మాట్లాడుతూ.. తాలు ఎక్కువగా ఉండడం వల్ల వడ్లు తీసుకోవడం లేదన్నారు. రైతులు పండించిన వడ్లలో తాలు లేకుండా సొసైటీకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా రైస్ మిల్లర్ తో ఫోన్ లో మాట్లాడారు. రైతులు పండించిన వడ్లను కొనాలని కోరగా, 2, 3 శాతం తాలు ఉంటే కొంటామని, తాలు ఎక్కువ లేకుండా చూసుకోవాలని కోరారు. సొసైటీ చైర్మన్ రణదీప్ రెడ్డి మాట్లాడుతూ.. తాలు ఎక్కువగా ఉండడం వల్ల వడ్లు తీసుకోలేక పోతున్నామని, తాలు లేకుండా వడ్లు సొసైటీకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా రైతులు తాలు తీసే కొలిచే మిషన్ కొరత వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ.. సొసైటీ కేంద్రాలు, రైస్ మిల్లు యజమానులు చేసే తప్పుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లు యజమానులు, సొసైటీ కేంద్రాల వద్ద ఇంచార్జీలు పలు కారణాలు చెప్పి వడ్లు కొంటలేరని ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతుకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రమణ రెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు

## రైలు లో మంటలు..ప్రయాణికులు సురక్షితం


యాదాద్రి: యాదాద్రి జిల్లా బీబీనగర్ వద్ద రైలులో మంటలు చెలరేగాయి. మిర్యాలగూడ నుంచి కాచిగూడ వెళుతున్న రైలు భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి దాటుతుండగా పొగలు అలుముకున్నాయి. గమనించిన ప్రయాణికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. బీబీనగర్ రైల్వే స్టేషన్లో రైలును ఆపిన సిబ్బంది ఫైరింజన్ సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి అపాయం జరగలేదన్నారు.

# చరిత్రలో ఇదే తొలిసారి..!

## 800 మంది సైనికులతో ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు చేరిన రైలు..!



ఢిల్లీ : ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు రైలు ద్వారా చేరాలనే కల నెరవేరింది. తొలిసారిగా బుధవారం భద్రతా దళాలతో రైలు ఢిల్లీ నుంచి ఉధంపూర్-శ్రీనగర్-బరాముల్లా రైలు లింక్ ద్వారా శ్రీనగర్ చేరుకుంది. ఈ రైలును ప్రత్యేకంగా భద్రతా దళాల కోసం నడపడం విశేషం. ఈ రైలులో దాదాపు 800 మంది సైనికులను శ్రీనగర్ రైల్వే స్టేషన్‌కు తరలించారు. ఇంత పెద్ద సంఖ్యలో భద్రతా దళాలతో కూడిన రైలు ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన, దేశంలోనే తొలి కేబుల్ స్టే బ్రిడ్జిన దాటడం చరిత్రలో ఇదే తొలిసారి. జూలై 3 నుంచి ప్రారంభ మయ్యే అమర్‌నాథ్ యాత్ర కోసం కశ్మీర్ లోయలో భద్రతా దళాలను కేంద్రం భారీగా మోహరిస్తున్నది. ఈ క్రమంలో భద్రతా దళాలను తరలించేందుకు రైల్వే బోర్డు ఈ ప్రత్యేక రైలును నడిపింది. బుధవారం ఉదయం 8 గంటలకు కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ కు రైలు బయలుదేరింది. పది గంటల ప్రాంతంలో రైలు అది ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన మీదుగా ప్రయాణం సాగించింది.



# ఇది పొల్లాచి బాధితుల విజయం

పొల్లాచి సామూహిక అత్యాచార ఘటన తమిళనాడులో 2019లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో చోటుచేసుకున్న దుర్మార్గం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. బాధితలకు న్యాయం జరగాలంటూ ఉద్యమాలు పెద్ద ఎత్తున జరిగాయి. న్యాయం కోసం చేసిన పోరాటంలో 'ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్' (ఐద్వా) కీలక పాత్ర పోషించింది. ఈ నెల 13న మహిళా న్యాయస్థానం నిందితులకు జీవితకాల శిక్ష విధించడం కొంత ఉపశమనంగా భావించవచ్చు.

ఏం జరిగింది?: 2016 నుండి 2018 మధ్య కాలంలో, ఈ గ్యాంగ్ అనేక మంది యువతులను లక్ష్యంగా చేసుకుంది. వారిని మోసం చేసి, లైంగికంగా వేధించారు. ఆ దృశ్యాలను వీడియోలు తీసి, వాటిని ఉపయోగించి బ్లాక్‌మెయిల్ చేశారు. అయితే 2019 ఫిబ్రవరిలో పందొమ్మిదేళ్ల విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విచారణలో దిగ్భ్రాంతికరమైన వివరాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు నిందితుల ఫోన్లలో అనేక వీడియోలు గుర్తించారు. వీటి ద్వారా అనేక మంది బాధితులు ఉన్నట్లుగా రుజువులు లభించాయి.

న్యాయం కోసం: ఈ ఘటనపై తమిళనాడులో విద్యార్థులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీల సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఐద్వా రాష్ట్ర కమిటీ అందరినీ కలుపుకుని ఉద్యమించడంలో చొరవ తీసుకుంది. చెన్నై, కోయంబత్తూరు, తిరుప్పూర్, వెల్లూరు వంటి నగరాల్లో విద్యార్థులు తరగతులు బహిష్కరించి ర్యాలీలు నిర్వహించారు. ద్రవిడ మున్నేట్ర కజగం, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తదితర రాజకీయ, సామాజిక సంస్థలు కూడా ఈ నిరసనల్లో పాల్గొన్నాయి. ఈ నిరసనల నేపథ్యంలో, తమిళనాడు ప్రభుత్వం కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)కు బదిలీ చేసింది.

పోలీసు-న్యాయ విచారణ: పోలీసులు మొదట నలుగురిని అరెస్టు చేశారు. తర్వాత, సిబిఐ విచారణలో మరికొందరు అరెస్టయ్యారు. ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులు ఉన్నారు. వారు క్రిమినల్ కుట్ర, లైంగిక వేధింపులు, అత్యాచారం, సామూహిక అత్యాచారం, బ్లాక్‌మెయిల్ వంటి నేరాల్లో దోషులుగా తేల్చబడ్డారు.

ఎట్టకేలకు తీర్పు: కోయంబత్తూరులోని మహిళా కోర్టు న్యాయమూర్తి ఆర్.నందిని దేవి 2025 మే 13న తొమ్మిది మంది నిందితులకు జీవితకాల శిక్ష విధించారు. అలాగే, బాధితులకు రూ.85 లక్షల పరిహారం చెల్లించాలంటూ తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ తీర్పు మహిళలపై జరిగే నేరాలకు వ్యతిరేకంగా న్యాయవ్యవస్థ తీసుకున్న కఠిన చర్యగా భావించబడుతోంది.

రాజకీయ ప్రభావం: ఈ కేసు 2019 సాధారణ ఎన్నికల ముందు వెలుగులోకి రావడంతో, తమిళనాడులో అధికారంలో ఉన్న అన్నాడిఎంకె పై తీవ్ర విమర్శలు వచ్చాయి. కేసుకు సంబంధించి నిందితులతో పార్టీకి సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, పార్టీ ఒక సభ్యుడిని పార్టీ నుండి బహిష్కరిం చింది. అదేవిధంగా బాధితుల వివరాలు లీక్ చేశారన్న విమర్శలు పోలీసులపైన వచ్చాయి. ఈ కేసు భారతదేశంలో మహిళల భద్రత, న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడంలో ఒక మైలు రాయిగా నిలిచింది. ఈ ఘటనపై ఐద్వా సభ్యులు తీవ్రంగా స్పందించి, బాధితుల పక్షాన న్యాయం సాధించేందుకు అనేక చర్యలు చేపట్టారు.

ఐద్వా పాత్ర: ఐద్వా సభ్యులు తమిళనాడులో వివిధ ప్రాంతాల్లో నిరసనలు నిర్వహించారు. వారు విద్యార్థి సంఘాలు, ఇతర మహిళా సంఘాలతో కలిసి, బాధితులకు న్యాయం కోరుతూ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. పోలీసులు బాధితురాలి వ్యక్తిగత వివరాలను మీడియాకు వెల్లడించిన ఘటనపై తీవ్రంగా స్పందించారు. దీనివల్ల ఇతర బాధితులు ముందుకు రావడాన్ని నిరుత్సాహపరిచే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఐద్వా సభ్యులు, ముఖ్యంగా ఐద్వా కోయంబత్తూరు జిల్లా కార్యదర్శి రాధికా మురుగన్ ఈ కేసులో పోలీసుల వైఫల్యాలను, రాజకీయ ప్రభావాలను వెలుగులోకి తెచ్చారు. కేసును సిబిఐకి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కేసులో ప్రధాన నిందితులుగా భావించిన వ్యక్తులపై ఐద్వా పోలీసులకు ఫిర్యాదులు సమర్పించింది. అయితే, పోలీసులు ఆ సమయంలో చర్యలు తీసుకోక పోవడం వల్ల, సిబిఐ విచారణలోనే వారు అరెస్టయ్యారు. మహిళలపై జరిగే లైంగిక దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, బాధితలకు అండగా ఐద్వా చేస్తున్న న్యాయ పోరాటానికి ఇది ఒక ఉదాహరణగా నిలిచింది.

పోలీసుల వైఫల్యాలు: మహిళా పోలీసు అధికారిణి ద్వారా బాధితురా లి స్టేట్‌మెంట్ రికార్డు చేయాల్సిన నిబంధనను పోలీసులు ఉల్లంఘిం చారు. పురుష పోలీసు అధికారి రికార్డు చేశారు. ఇది 2018లో సవరణ చేసిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌కు వ్యతిరేకం. పోలీసులు బాధితురాలి పేరు, చిరునామా వంటి వ్యక్తిగత వివరాలను మీడియా కు వెల్లడించడం ద్వారా, ఇతర బాధితులు ముందుకు రావడాన్నిని రుత్సాహపరిచారు. గత మూడు సంవత్సరాల్లో పొల్లాచిలో 58 మంది యువతులుఆత్మహత్య చేసుకున్నారని,వీరిలో చాలామంది సదరు గ్యాంగ్ బ్లాక్‌మెయిల్‌కు గురయ్యారని అభియోగం ఉంది. అయినప్ప టికీ పోలీసులు ఈ ఆత్మహత్యలపై సరైన దర్యాప్తు జరపలేదు.

రాజకీయ ప్రభావాలను బహిర్గతం చేయడం: కేసులో ఎఐఎడిఎంకె పార్టీకి చెందిన కొంతమంది నిందితులుగా ఉన్నారు. ఉదాహరణకు, 'బార్' నాగరాజ్ అనే వ్యక్తి, బాధితురాలి సోదరుడిపై దాడి చేసిన కేసులో అరెస్టయ్యారు. అయితే, పోలీసులు అతనిపై లైంగిక దౌర్జన్యం ఆరోపణలు నమోదు చేయకపోవడం, అతను రాజకీయ సంబంధాల వల్ల రక్షణ పొందుతున్నాడన్నది సూచిస్తుంది. కేసులో రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని, పోలీసులు ఈ అంశాలను దర్యాప్తు చేయడంలో విఫలమయ్యారన్నది ఆరోపణ. అయితే, పోలీసులు ఈ ఆరోపణలను ఖండించారు. ప్రధాన నిందితులపై సాక్ష్యాధారాలను సమర్పించడంలో ఐద్వా కీలక పాత్ర పోషించింది. కేసు విచారణలో, 48 మంది సాక్షులను విచారించగా, ఎవరూ కూడా తమ స్టేట్‌మెంట్‌ను మార్చలేదు. ఇది బాధితులకు న్యాయం సాధించడంలో కీలకంగా నిలిచింది. ఈ కేసులో, నిందితులపై ఐపిసి సెక్షన్ 376 (డి) (సామూహిక అత్యాచారం), 376(2)(ఎన్) (అదే మహిళపై పలుసార్లు అత్యాచారా నికి పాల్పడడం) కింద ఆరోపణలు నమోదయ్యాయి. ఇందుకుగాను వారు కనీసం 20 సంవత్సరాల శిక్ష, జీవితకాల శిక్షకు అర్హులు. ఈ తొమ్మిది మంది నిందితులకు జీవితకాల శిక్ష విధింపు బాధితల పోరాట ఫలితమే.

# నేడు జాతీయ డెంగ్యూ దినోత్సవం




జననినాదం,సిర్పూర్(యు): జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని.ప్రతి సంవత్సరం, మే 16న ఈ వ్యాధి గురించి మరియు దానిని నివారించే మార్గాల గురించి అవగాహన కల్పించడానికి జరుపుకుంటారు. ఇది ఏడిస్ దోమలు పగటిపూట కుట్టడం వల్ల వచ్చే వెక్టర్ ద్వారా సంతానోత్పత్తి చేసే వైరల్ వ్యాధి.ఇది దోమల నుండి మానవులకు వ్యాపిస్తుంది. ఉష్ణమండల మరియు ఉపఉష్ణమండల ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తుంది. అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, కీళ్ల మరియు కండరాల నొప్పి, వికారం మరియు దద్దుర్లు డెంగ్యూ యొక్క సాధారణ లక్షణాలు. డెంగ్యూ ఉన్న చాలా మంది 1-2 వారాలలోపు కోలుకుంటారు. అయితే, తీవ్రమైన సందర్భాల్లో, డెంగ్యూ కూడా ప్రాణాంతకంగా మారవచ్చు. డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించడానికి దోమ కాటును నివారించడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. తీవ్రమైన డెంగ్యూను డెంగ్యూ హెమరేజిక్ జ్వరం అని కూడా పిలుస్తారు, ఇది కొన్ని తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది ప్రాణాంతకంగా కూడా మారుతుంది. తీవ్రమైన డెంగ్యూలో, ఒక వ్యక్తి యొక్క రక్త నాళాలు దెబ్బతింటాయి మరియు లీక్ అవుతాయి. ఒకరి ప్లేట్లెట్లు కూడా బాగా పడిపోతాయి. తీవ్రమైన డెంగ్యూ తీవ్రమైన వైద్య అత్యవసర పరిస్థితి. అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం, మరణానికి కూడా దారితీస్తుంది. రక్తపోటు గణనీయంగా పడిపోతుంది. ప్లేట్లెట్ కౌంట్ తక్కువగా ఉండటం వల్ల అంతర్గత రక్తస్రావం జరుగుతుంది..అందువల్ల, తీవ్రమైన డెంగ్యూ సంకేతాలు మరియు లక్షణాలపై శ్రద్ధ వహించడం చాలా అవసరం. తక్షణ వైద్య సహాయం తీసుకుంటే అది ప్రాణాంతకంగా మారకుండా నిరోధించవచ్చు. భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జాతీయ డెంగ్యూ దినోత్సవం అనే దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. ఈ రోజున, వ్యాధి విస్తృతంగా వ్యాపించకముందే దానిని నియంత్రించడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాన్ని మరియు అంటువ్యాధిని నివారించడానికి తీసుకున్న చర్యలను సమీక్షిస్తారు. 100 కంటే ఎక్కువ దేశాలు డెంగ్యూ వ్యాధిని ఇప్పటికీ అనుభవిస్తున్నాయి, దీని వలన ప్రజలు వ్యాధి ప్రభావాలను గ్రహించి దాని వ్యాప్తిని ఆపడానికి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వ్యాధి లక్షణాలు, కారణాలు నివారణ పై ప్రజలకు సరైన సమాచారం అందించబడిందని నిర్ధారించుకోవ డానికి, ప్రభుత్వం ప్రజా విద్య మరియు వ్యాధి పర్యవేక్షణ కోసం వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి ప్రతినిధి: పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు గురువారం శంకుస్థాపనలు చేశారు. ఈ మేరకు ఐ.టి.ఐ కళాశాలలో కాంపౌండ్ వాల్, గ్రౌండ్ నుండి డ్రైనేజీ నిర్మాణం రూ.16.30 లక్షలతో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన నూతన పబ్లిక్ టాయిలెట్స్, ఎల్లమ్మ గుండమ్మ చెరువుపై నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం రూ.27 లక్షలతో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ముందుగా పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావుమాట్లాడుతూ పెద్దపల్లి ఐటిఐకళాశాలలో కాంపౌం డ్ వాల్ నిర్మాణం, సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అలాగే ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు త్వరలోనే వాకింగ్ ట్రాక్, చుట్టూ విద్యుత్ దీపాలు అన్ని సౌకర్యాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నిత్యంవచ్చే ప్రజల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్ అలాగే మినీ ట్యాంక్ బండ్ పై వచ్చే ప్రజల సౌకర్యార్థం అక్కడ కూడా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అడగగానే నిధులు కేటాయి స్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఐటీఐమైదానంలో నూతనంగా 8 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కూడా త్వరలోనే ప్రారంభోత్స వం చేసుకోవడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన మరో ఐటీ కంపెనీ



శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఐటీ కంపెనీ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. 'ప్యూరోపాల్ క్రియేషన్ అండ్ ఐటీ సొల్యూషన్స్' పేరుతో నడుస్తున్న ఈ సంస్థ నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని ఉద్యోగాల పేరుతో నమ్మక దోపిడీ చేసింది. ట్రైనింగ్ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఆశ చూపి సుమారు 200 నుంచి 300 మంది బాధితు ల నుండి ఒక్కొక్కరినుండి రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షల వరకు వసూలు చేశారు.ట్రైనింగ్ అనంతరం కొందరికి 'వర్క్ ఫ్రమ్ హోమ్' అంటూ ఉద్యోగాలంటూ నమ్మబలికారు. కానీ కొద్దికాలాని కే బాధితుల ఫోన్ కాల్స్‌ను అటెండ్ చేయకుండానే గాయబ్ అయ్యా రు. క్రమంగా సంస్థ కార్యకలాపాలపై అనుమానం కలిగిన బాధితులు గచ్చిబౌలిలోని కంపెనీ కార్పొరేట్ కార్యాలయాన్ని సందర్శించగా, అక్కడ అలాంటి సంస్థ ఏదీ లేదని తెలుసుకుని మోసపోయామని గుర్తించారు. దీంతో బాధితులు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ కష్టార్జితాన్ని మోసం చేసిన ఈ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని, తాము చేసిన ఖర్చును తిరిగి పొందేలా న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ట్రంప్ టవర్స్ కు ఎసరు...

హైదరాబాద్, మే 15,: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో గ్లోబల్ బ్రాండ్‌గా పేరొందిన ట్రంప్ రియాల్టీ సంస్థ కోకాపేటలో అత్యంత విలాసవంతమైన టవర్స్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కాకముందే స్థల యాజమాన్య వివాదంలో చిక్కుకుంది. ఈ వివాదం ట్రంప్ టవర్స్ నిర్మాణ ప్రణాళికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన ట్రంప్ ఆర్గనైజేషన్ భారతదేశంలో ఇప్పటికే ముంబై, కోల్‌కతా, గుర్‌గావ్, పుణెలలో విలాసవంతమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా నిర్మించింది. ఇప్పుడు హైదరాబాద్‌లోని కోకాపేట గోల్డెన్ మైల్ ప్రాంతంలో రూ3,500 కోట్ల విలువైన ట్రంప్ టవర్స్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో మూడు టవర్లు, 66 అంతస్తులు, 243 మీటర్ల ఎత్తుతో నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్‌కు భారతీయ భాగస్వామిగా ఐరా రియాల్టీని ఎంచుకున్నారు. కోకాపేటలోని గోల్డెన్ మైల్ ప్రాంతంలో ఐరా రియాల్టీకి చెందిన స్థలంలో ఈ టవర్ల నిర్మాణం జరగనుంది. అనుమతుల ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు ప్రచారం జరిగింది, మరియు ఈ ఏడాది చివరలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ఈ భారీ ప్రాజెక్ట్ మొదలు కాకముందే స్థల యాజమాన్య వివాదం తలెత్తింది. నాందెల రామ్‌రెడ్డి అనే వ్యక్తి తాను కూడా ఈ స్థలంలో సహ యజమాని అని, తనకు తెలియకుండానే ట్రంప్ టవర్స్ నిర్మాణ ప్రకటనలు జరిగాయని ఆరోపిస్తూ బహిరంగ లీగల్ నోటీసు జారీ చేశారు. రామ్‌రెడ్డి తరపు న్యాయవాది జారీ చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, గోల్డెన్ మైల్ ప్రాంతంలోని 12,602 గజాల స్థలంలో రామ్‌రెడ్డికి 425 గజాల వాటా ఉంది. ఈ స్థలాన్ని ఐరా రియాల్టీతోపాటు పది మందికి పైగా వ్యక్తులు కలిసి కొనుగోలు చేశారని, అందులో రామ్‌రెడ్డి ఒకరని వారు పేర్కొన్నారు.రామ్‌రెడ్డి తనకు సమాచారం ఇవ్వకుండా ఈ స్థలంపై ట్రంప్ టవర్స్ నిర్మాణా నికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం తన హక్కులను కాలరాసి నట్లు భావిస్తున్నారు. ఈ విషయంలో తాను ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు.ఈ స్థల యాజమాన్య వివాదం ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రియల్ ఎస్టేట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇటువంటి చట్టపరమైన సమస్యలు పరిష్కారం కాకపోతే, ప్రాజెక్ట్ ఆలస్యం కావచ్చు లేదా పూర్తిగా రద్దయ్యే ప్రమాదం ఉంది. గతంలో కూడా హైదరాబాద్‌లోని కొన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లు స్థల వివాదాల కారణంగా ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయి.ఐరా రియాల్టీ, ట్రంప్ ఆర్గనైజేషన్ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తాయనేది ఇప్పుడు కీలకం. ఒకవేళ రామ్‌రెడ్డితో చర్చలు జరిపి, ఆయన వాటాను కొనుగోలు చేయడం లేదా ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించగలిగితే, ప్రాజెక్ట్ పురోగతిలోకి వెళ్లే అవకాశం ఉంది. అలా కాకపోతే, ఈ వివాదం చట్టపరమైన పోరాటంగా మారి, ప్రాజెక్ట్‌ను వెనక్కి నెట్టవచ్చు.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ గత కొన్నేళ్లుగా వేగంగా వృద్ధి చెందుతోంది. కోకాపేట, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ప్రాంతాలు విలాసవంతమైన నివాస ప్రాజెక్ట్‌లకు కేంద్రంగా మారాయి. ట్రంప్ టవర్స్ వంటి గ్లోబల్ బ్రాండ్ ప్రాజెక్ట్ హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టే అవకాశం ఉంది. అయితే, స్థల వివాదాలు వంటి సమస్యలు ఈ అవకాశాలను అడ్డుకోవచ్చు. రియల్ ఎస్టేట్ నిపుణులు ఈ వివాదం ఇతర డెవలపర్ల కు కూడా ఒక హెచ్చరికగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. స్థల కొనుగోళ్లలో సహ యజమానులతో స్పష్టమైన ఒప్పందాలు, అనుమతులు, మరియు చట్టపరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకో వడం ఎంత ముఖ్యమో ఈ ఘటన తెలియజేస్తోంది.

# కురిసిన వర్షం... తడిసిన ధాన్యం



ఆందోల్ : ఆరుగాలం కష్టించి పండించిన అన్నదాతలకు అడుగడునా కష్టాలే ఎదురవుతున్నాయి. పంట చేసుకొచ్చిందని మురిసేలోపు వరుణుడి రూపంలో తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టింది. గురువారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షం అన్నదాతను ఆగమాగం చేసింది. చేతికందిన పంటను తడిసి ముద్ద చేసింది. పంట చేతికొచ్చిందన్న సంతోషం లేకుండా చేసింది. గురువారం తెల్లవారుజామున కురిసిన వాన వర్షా కాలాన్ని తలపించింది. ఆరు గాలం పాటు రాత్రి, పగలు అనే తేడా లేకుండా కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు సిద్ధమయ్యారు. ధాన్యానికి మాయిశ్చర్ వచ్చేందుకు గాను చౌటకూర్ మండలం శివ్వంపేట సొసైటీ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్ర సమీపంలో, జోగిపేట మార్కెట్ యార్డ్ ప్రాంగణాల వద్ద ధాన్యాన్ని ఎండలో అరబెట్టుకుంటున్నారు. గురువారం ఉదయం కురిసిన వర్షానికి ధ్యానం పూర్తిగా తడిసి ముద్ద కావడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. తాము కష్టపడి పండించిన చేతికి అందినట్టే అంది, తడిసిపోయిందని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధ్యానం అరబెట్టడం కష్టమేనని, ధాన్యం మొలకెత్తే అవకాశం ఉందని, తడిసిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయాలని, లేనిచో తమకు తీవ్రనష్టం వాటిల్లుతుందని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని నేరుగా మిల్లులకు పంపించేందుకు ప్రభుత్వం తమకు అవకాశం కల్పించాలని వారు వేడుకుంటున్నారు. శివంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో గత పది రోజులుగా కొనుగోలు చేయకపోవడంతోనే తమ తమ పంట వర్షానికి తడిసిపోయిందని, ఇందుకు అధికారులే కారణమని వారు ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసినట్లయితే ఈ స్థాయిలో నష్టం వాటిల్లేది కాదన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో జరిగిన ఈ నష్టాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హెూమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్ ల, 2డి ఎకో రూం, వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించా రు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. మెడిక ల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఆసుపత్రి లో రోగులు, వారి సహాయకు లు కూర్చునే విధంగా అధికం గా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెం ట్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులు వీక్షించేందుకు వీలుగా టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నూతనంగా ఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి పుష్కరాలు ప్రారంభం






జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 15: శ్లో.. ప్రణీత వరదా వైణ్య గౌతమీచ సరస్వతి? సద్యః పంచ వహం త్వత్ర ప్రయాగా త్కోటి శోధికం ? కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోచ్ఛారణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రాదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.గణపతి పూజతో...: గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హై కోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది పుష్కర మహెూత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు.

పీఠాధిపతిచే..: అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. శ్రీ గురుమదానానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. అనంతరం శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి, శ్రీ శుభానంద దేవి, సరస్వతి మాత ఆలయాలను ప్రముఖులు సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి.పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలని సూచించారు.

## సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే "మెగా జాబ్ మేళా" ఏర్పాట్లు పరిశీలించిన ఎసిపి. జిఎం., వన్ టౌన్ సిఐ



గోదావరిఖని: గోదావరిఖని మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు రామగుండం ఏరియా1లో తేది.18.05.2025, ఆదివారం రోజున "మెగా జాబ్ మేళా" నిర్వహణ కొరకు చేయవలసిన ఏర్పాట్లు ను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, అర్జి.1 జియం లలిత్ కుమార్ పోలీస్ మరియు సింగరేణి అధికారులతో కలిసి జవహర్ లాల నెహ్రూ స్టేడియం నందు స్థల పరిశీలన, జాబ్ మేళా కు హాజరై నిరుద్యోగ యువతి యువకులకు సరిపడు షామియానాలు, చల్లదనం కొరకు కూలర్స్, త్రాగు నీరు, హెల్ప్ డెస్క్ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూల కొరకు ప్రత్యేక స్టాల్స్, స్టేజి ఏర్పాట్లు, అభ్యర్థుల ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురుంచి, పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పై అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి,డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : బండ శ్రీశైలం

గట్టుప్పల్, మే 15 : గట్టుప్పల్ మండల పరిధిలోని అంతపేట గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలం పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గతంలో నిరుపేదలకు ఇచ్చిన భూమిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఆర్డీఓ శ్రీదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతపేట గ్రామంలో గతంలో నిరుపేదల ఇండ్ల స్థలాలకు సర్వే నంబర్ 6/ఉ లో పట్టాలు ఇచ్చారని, లబ్ధిదారులు తమ భూమి దగ్గరికి వెళ్తే అధికారులు అడ్డగిస్తున్నట్లు తెలిపారు. 1999లో అంతంపేట గ్రామంలో ఆనాటి ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి 150 మందికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చినట్లు చెప్పారు. కాగా ఆ స్థలంలో మౌలిక వసతులు లేకపోవడం వలన ఇండ్ల నిర్మాణం జరుగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ స్థలంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, గట్టుప్పల మండల కార్యదర్శి భీమనపల్లి రమేశ్, గ్రామ శాఖ కార్యదర్శి అయితరాజు లక్ష్మయ్య, గూడెం నరసింహా, పెంటయ్య, అంతంపేట నాయకులు తెలుసూరి సైదులు, మాదగోని కోటమ్మ, సత్తమ్మ, నరసింహ, శ్రీరాములు పాల్గొన్నారు.



## పల్లెలకు హెచ్ఎఎం విధానంలో
# కొత్త రోడ్లు

కరీంనగర్, మే 15,: సిరిసిల్ల జిల్లాలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో 136.2 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించేలా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో రహదారులను నిర్మిస్తారు. దీంతో ఆయా కేంద్రాల నుంచి నిర్మించే రహదారుల వల్ల పల్లెల రూపు రేఖలు మారనున్నాయి. ఏ ఏ ప్రాంతాల్లో ఈ కొత్త రహదారులను అభివృద్ధి చేయనున్నారో ఇక్కడ తెలుసుకోండి.సిరిసిల్ల జిల్లాలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా.. వివిధ మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో రహదారులను నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బోయినపల్లి మండలం శాబాష్‌పల్లి నుండి నమిలికొండ వరకు 17.3 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ఈ ప్రాంతంలోని గ్రామాల మధ్య అనుసంధానతను మెరుగుపరుస్తుంది. తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల కూడలి నుండి ఇల్లంతకుంట వరకు 16.0 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. దీని వలన స్థానిక వాణిజ్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి.సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారిలో మాచారెడ్డి నుండి ముస్తాబాద్ వరకు 38.8 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ప్రాంతీయ రవాణాకు ఎంతో కీలకం కానుంది. సిరిసిల్ల-ముస్తాబాద్ రహదారిలో నామాపూర్, వెంకటాపూర్, మరియు అవునూరు మీదుగా 12.4 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది ఈ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందిస్తుంది.వేములవాడ -కోరుట్ల మధ్య 26 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది రెండు పట్టణాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు 10.6 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది ఈ ప్రాంతంలోని రవాణా వ్యవస్థను మెరుగుప రుస్తుంది. సిరిసిల్ల నుండి కోనరావుపేట , మరిమడ్ల రహదారి వరకు 4.6 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. వేములవాడ పట్టణంలోని మూలవాగు నుండి చింతల్ఠానా ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వరకు 4.3 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.ఈ రహదారుల నిర్మాణం పూర్తయిన తర్వాత.. సిరిసిల్ల జిల్లాలో రవాణా వ్యవస్థ గణనీయంగా మెరుగుపడుతుంది. ఇది స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే కాకుండా.. ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుంది.

- సింగరేణి ట్రేడ్ యూనియన్ జెఏసి నాయకులు
- చట్టాల రద్దుతో కార్మిక వర్గం మనుగడే ప్రశ్నార్థకం
- విజయవంతం చేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు




## సమ్మెను విజయవంతం చేసి
# కేంద్రం మెడలు వంచుదాం

మంథని ప్రతినిధి,బడా పారిశ్రామికవేత్తలకు తొత్తుగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 20వ తేదీన తలపెట్టనున్న సమ్మెను విజయవంతం చేద్దామని ఐ ఎన్ టి యు సి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాలిగామ మల్లేష్ ఏఐటియు సి బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్,సిఐటియు బ్రాంచ్ ఉపాధ్యక్షు డు సోమారపు వెంకన్న టీబీజీకేఎస్ నాయకుడు తిరుపతి, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఓసిపిత్రీ లోని బేస్ వర్క్ షాప్ వద్ద సమ్మె సన్నాహక ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్టాల రద్దు కోసం భారతదేశ కార్మిక వర్గం వీరోచిత పోరాటాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉందన్నారు,, అదే మాదిరిగా సింగరేణి కార్మిక వర్గం సైతం భవిష్యత్తులో జరగబోయే ఏ తరహా ఉద్యమాలకైనా సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. అధికార మదంతో విర్రవీగిన నరేంద్ర మోడీ రైతాంగ పోరాటాలకు తలదించక తప్పలేదని వారు గుర్తు చేశారు. భారతదేశం కార్మిక వర్గం రైతాంగ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. అనంతరం ఈనెల 20వ తేదీ సమ్మెను విజయవంతం చేద్దామని పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. అంతకుముందు ఏఐటియుసి సెంట్రల్ నాయకులు ఎల్ ప్రకాష్ అధ్యక్షత ఉపన్యాసం చేయగా, ఐ ఎన్ టి యు సి, బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ కరక శ్రీనివాస్ ముగింపు ఉపన్యాసం చేసి, ద్వారా సమావేశాన్ని ముగిం చారు. లిఈ కార్యక్రమంలో ఏఐటియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రె టరీ లిరాజరత్నం, ఫిట్ సెక్రటరీ కుమారస్వామి,ఐఎఫ్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బర్ల రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బానోత్ జాన్, నాయ కులు కంది శ్రీనివాస్, నిరంజన్ సిఐటియు వైస్ ప్రెసిడెంట్ రాంప్ర సాద్, భూమయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షంతో నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకుంటాం



- తక్షణ సహాయంగా రూ. 21,500
- ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు కృషి
- ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి:ఓదెల మండలం మడక గ్రామం లో రాజ కొమురయ్యకు చెందిన 26 మేకలు, గొర్రెలు వర్షం కారణంగా కరెంట్ షాక్ తో మరణించడంతో గురువారం బాధిత కుటుంబా న్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబనికి ఎమ్మెల్యే విజయరమణ రావు రూ. 21,500 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గొర్రెల పెంపకం పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుటుంబం ఈ ప్రమాదం వల్ల ఎంతో నష్టపోయింద న్నారు. ఈ కుటుంబానికి తాము అండగా ఉంటామని చెప్పారు. సీఎండీ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారు లతో మాట్లాడి అవసరమైన సహకారాన్ని బాధిత కుటుంబానికి అందించాలని కోరినట్లు వారు తెలిపారు. దీనికివారు సానుకూలంగాస్పందించారనిచెప్పారు. ప్రభుత్వ పరంగా కూడా సహాయాన్ని అందిస్తామన్నా రు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎ.డి.ఈ, ఎ.ఈ, స్థానిక తహసిల్దార్, సి.ఐ సుబ్బా రెడ్డి, మడక గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపం కాంగ్రెస్ ప్రభుత్వం

- తడిసిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిం దని, అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేసే పరిస్థితికి తీసుకువచ్చిందని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెటు యార్డులో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని గురువారం పరిశీలించిన గుజ్జుల అనంతరం విలేకరులతో మాట్లాడారు. వ్యవసా య మార్కెటుయార్డు నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇష్టానుసారం గా కాంక్రీటు నిర్మాణపనులు చేయడం వల్ల వర్షపు నీరు నిలిచి ధాన్యం పెద్దమొత్తంలో నాశనం అయ్యిందన్నారు. ధాన్యా న్ని నిలవ చేసే ఫ్లాట్ ఫాములను అడ్డదిడ్డంగా నిర్మించడాన్ని తప్పుబట్టా రు. ఫ్లాట్ ఫాములను నిర్మించిన కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే స్పందించి మార్కెటుయార్డుతో పాటు జిల్లాలోని కొనుగోలు సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని తూకంపెట్టి కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టరు చొరవ చూపాలని సూచించారు. అదేవిధంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న, మామిడి రైతుల వివరాలను సేకరించి వారికి సైతం నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని మొక్కజొన్న, మామిడిరైతుల వివరాలను ప్రభుత్వానికి అందించాలని అధికారులకు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, జంగ చక్రధరరెడ్డి, గనవేన రాజేందర్, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, పెండ్యాల కుమార్, మోర మనోహర్, చాతరాజు రమేష్, రాజం కొమురయ్య, మేరుగు రవీందర్, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, పిట్ట భాస్కర్, అఖి, రేవెల్లి సందీప్, తూడి రవీందర్, కోల హిమగిరి, బొడ్డు మల్లయ్య, వేల్పుల వెంకటేష్, దూలం సతీష్ తదితరులు ఉన్నారు.

# కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా క్యాతం కుమార్



మంథని ప్రతినిధి, మే 15: మంథని మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండవ సారి క్యాతం కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథని లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నూక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చింతపండు రాజు, కోశాధికారిగా కనుకుంట్ల పురుషోత్తం, అడిషనల్ సెక్రటరీగా ఆరే కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరకాల కోటేశ్వర్, సలహాదారుగా ఎం. శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్ ల నేతృత్వంలో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదని. డూప్లికేట్ మందుల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యాపార పరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యూనియన్ వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, మెడికల్ దుకాణాల యజమానులు జె ఎస్ రెడ్డి. ఇల్లందుల రాము, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు జిల్లా యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎలాంటి లంచాలకు తావులేదు
## కమిషనర్ జె.అరుణ శ్రీ

గోదావరిఖని : ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా రామగుండం నగరపాలక సంస్థ అన్ని సేవలు అందిస్తున్నదని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ జె. అరుణ శ్రీ గురువారం తెలిపారు. నిర్ణీత వ్యవధిలోనే ఫిర్యాదుల పరిష్కారం , ధృవీకరణ పత్రాల జారీ తదితర అన్ని రకాల సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది నిజాయితీగా, సమర్ధవంతంగా సేవలందిస్తున్నప్పటికీ ఏమైనా లోపాలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064, మొబైల్ నెంబర్ 9440446106 అందరికీ తెలిసేలా తన ఆదేశాల మేరకు కార్యాలయంలో పలుచోట్ల నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోనే బోర్డులు ఏర్పాటు చేయించారన్నారు. నగర పౌరులకు సుపరిపాలన పాలన అందించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# శాతవాహన వర్శిటీలో న్యాయ కళాశాల కు బార్ కౌన్సిల్ అనుమతి రావడం పట్ల బిజెపి శ్రేణుల హర్షం

**ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం**

**న్యాయ కళాశాల మంజూరు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





కరీంనగర్ మే 15: కరీంనగర్ శాతవాహన యూనివర్సి టీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి రావడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున యూనివర్సిటీ ప్రాంగణం వద్ద ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ మెగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ శాతవా హన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ మంజూరు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినందుకు, లా కాలేజీ నీ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్,బండి సంజయ్‌కుమార్ కు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పారు. ప్రధానంగా 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సుకు, ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇది లా విద్యను అభ్యసించే వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనం మేలు చేసే విషయమన్నారు. న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా యువత న్యాయవిద్యను అభ్యసించి సమాజానికి దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని దానికోసం ఈ న్యాయ కళాశాల వర్గంకృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో శాతవాహన వర్శిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కోరారని, ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లి, సంబంధిత శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను కలిసి లాకాలేజీని మంజూరు చేయడంతో పాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ బండి సంజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై శాతవాహన వర్శిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిందన్నారు. లా కాలేజీ కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ పట్టు పట్టి సాధించారని, ముఖ్యంగా బండి సంజయ్ కృషికి, వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ శాతవాహన వర్శిటీకి లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు, విద్యా సంవత్సరం(2025-26) నుండి ఎల్.ఎల్.బి కోర్సు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రోగ్రాం అనంతరం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను బిజెపి శ్రేణులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , లీగల్ సేల్ జాయింట్ కన్వీనర్ చంద్రమౌళి, లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ సింగ్,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్, సందూరి భూమి రెడ్డి బండారి శ్రీనివాస్ ,చంద్రపాటి కిరణ్ కుమార్ ,తిరునహరి ప్రవీణ్ కుమార్ , ఆంజనేయులు, ఎస్ .దత్తాత్రేయ ,కొట్టే వంశీకృష్ణ , చంద్ర ప్రకాష్ రెడ్డి ,ఆనంద భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఏన్నం ప్రకాష్, దూలం కళ్యాణ్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, పొన్నాల రాము, అడిచర్ల రాజు, మామిడి చైతన్య, బండారి గాయత్రీ దేవి , మల్లేశం, వాసు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్' ముగిసిన తర్వాత



నాలుగు రోజుల పాటు భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దేశం యావత్ వీక్షించింది. 'యుద్ధం ఎంత కాలం జరుగుతుందో! ఎన్ని ప్రాణాలు బలౌతాయో' అని కొందరు విచారపడ్డారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌పై భారత ప్రభుత్వం కురిపించిన మరఫిరంగులకు ప్రతీకారం తీరిందని ఇంకొందరు సంతోషపడ్డారు. అయితే ఈ రెండు భావోద్వేగాలకు భిన్నమైన పరిస్థితుల్లో సరిహద్దు ప్రజలు ఉన్నారు.

యుద్ధం ముగిసిన సంతోషం వాళ్ల ముఖాల్లో ఎక్కడా కనిపించడం లేదు. కూలిపోయిన ఇళ్లు, బాంబు దాడుల్లో కళ్లముందే ప్రాణాలు కోల్పోయిన ఆప్తులను తలుచుకొని నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నారు అక్కడున్నవారంతా.. కాల్పుల విరమణ తర్వాత సొంత ఇళ్లకి చేరుకునే వారు కొందరైతే, శిథిలమైన శకలాలను చూసి తట్టుకోలేక ఇంకా పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్న వారు మరికొందరు. ఈ ఉద్రిక్తల్లో మొత్తం 20 మంది పౌరులు మరణించినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. డజన్లకొద్దీ జనాభా గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. అయితే ఇళ్లు కూలిపోయి, నిలువ నీడలేక వేలకొలది ప్రజల బతుకు దుర్భరంగా తయారైంది.

అరవై ఐదేళ్ల సయ్యద్ బేగమ్ ఇంటిపై మే 9 అర్ధరాత్రి బాంబు షెల్స్ పడ్డాయి. బారాముల్లా జిల్లా గింగిల్ గ్రామంలో ఆమె నివసిస్తోంది. ఆ రోజు రాత్రి 9:30కి బేగమ్, తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిని విడిచి సురక్షిత ప్రాంతానికి బయల్దేరింది. మార్గం గుండా ప్రయాణిస్తున్నప్పుడు బాంబుల వర్షం ఆ గ్రామాన్ని తాకుతూనే ఉంది. ఆ భయంకర శబ్దాలకు వృద్ధురాలు, బలహీనురాలైన బేగమ్ తీవ్రంగా కలత చెందింది. ఆ భయంతో ఇప్పటికీ ఆమె గొంతు పెగలడం లేదు. ఆ కుటుంబంలోనే ఏడేళ్ల చిన్నారిని తన తండ్రి భుజాలపై ఎత్తుకుని తీసుకొచ్చాడు. నాన్న భుజంపై సురక్షితంగా ఉన్న ఆ చిన్నారి తల ఎత్తి తన ఇంటివైపు చూసింది. అప్పుడు ఓ బాంబు అమాంతం వాళ్ల ఇంటిపై పడింది. క్షణాల వ్యవధిలో పెద్ద పెద్ద మంటలు చెలరేగి ఇల్లు కూలిపోయింది. ఆ దృశ్యం ఆ చిన్నారి మనసును తీవ్రంగా బాధించింది. యుద్ధం ముగిసింది.. ఇంటికి వెళ్దాం అని తండ్రి చెబుతున్నా ఆ చిన్నారి ఇంటికి రానని మారాం చేస్తోంది. చిన్నారి తండ్రి అలీ ఆ బిడ్డ పరిస్థితి గురించి ఇలా చెప్పాడు. 'ఇంటి గురించి మాట ఎత్తితే చాలు, తను భయంతో ఏడుస్తోంది. మమ్మల్ని కూడా ఇంటికి వెళ్లొద్దని ఆపేస్తోంది'. ఈ పరిస్థితి అలీ ఒక్కడిదే కాదుబీ జమ్మూ కాశ్మీర్ సరిహద్దు గ్రామాల్లో నివసిస్తున్న అందరి పరిస్థితి ఇదే. సరిహద్దు గ్రామం పూంచ్‌లో 14 మంది పౌరులు చనిపోతే వారిలో నలుగురు చిన్నారులే ఉన్నారు. వారిలో నిమిషాల వ్యవధిలో కవలిద్దరినీ పోగొట్టుకున్న తల్లీదండ్రీని ఓదార్చడం ఎవరివల్ల కావడం లేదు. ఉరి, పూంచ్ జిల్లాల్లో ఇప్పటికీ చాలామంది పాఠశాలల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక గుడారాల్లోనే నివసిస్తున్నారు.

కాల్పుల విరమణ ప్రకటన వచ్చిన తరువాత పూంచ్‌జిల్లా వాసి వక్బర్ అజీజ్ ఇలా అంటున్నాడు. 'దీనివల్ల ఏం సాధించాం? చాలామంది ప్రాణాలు కోల్పోయారు. చాలా ఇళ్లు శిథిలాలుగా మారాయి. ఈ విస్తృత పరిణామాలు, విధ్వంసం పాకిస్తాన్‌కి మన సమాధానమా? దీంతో ఇక పాకిస్తాన్ మాపై కాల్పులు జరపదా? దీనికి ఎవరు హామీ ఇస్తారు?' అని అజీజ్ ప్రశ్నిస్తున్నాడు.

ఈ కాల్పుల గురించి మరో స్థానికుడు, 90 ఏళ్ల సైద్ హుస్సేన్ ఇలా అన్నారు. '1947-48 ఇండో పాక్ యుద్ధం తర్వాత సరిహద్దు గ్రామాలపై ఫిరంగి దాడులు జరగడం ఇదే మొదటిసారి. 1965, 1971, 1999 యుద్ధాల సమయంలో అంటే ఉగ్రవాదం శిఖరాగ్రంలో ఉన్నప్పుడు కూడా మేం ఇంతలా ప్రభావితం కాలేదు. భారత్-పాక్ మధ్య మూడు యుద్ధాలు జరిగాయి. కానీ ఉగ్రవాద సమస్య అలాగే ఉంది. ప్రాణనష్టం, ఆస్తి నష్టం తప్ప ఏం లాభపడ్డాం' అని ప్రశ్నిస్తున్నాడు.

ఉరిలోని మార్కెట్లు ఇంకా జనాలు రాక వెలవెలబోతున్నాయి. గింగిల్ గ్రామనివాసి అలీ తన ఇంటి పరిస్థితి గురించి ఇలా చెబుతున్నాడు. 'మా అమ్మకి ఆరోగ్యం బాగోలేదు. ఆమె కళ్లు ఉబ్బిపోయి ఉన్నాయి. వెంటనే చికిత్స చేయించాలి. కానీ మేము పునరావాస కేంద్రంలో తలదాచుకున్నాం. మా ఇల్లు కూలిపోయింది. బిడ్డలను తీసుకుని ఇప్పుడు నేను ఎక్కడికి వెళ్లాలి. అమ్మని చూస్తే భయంగా ఉంది' అని వణుకుతున్న గొంతుతో మాట్లాడాడు.

అలీ భార్య తను ఎదుర్కొన్న పరిస్థితి గురించి ఇలా అంటోంది. 'మా గ్రామానికి దూరంగా బాంబు మోతలు తరచూ వినపడేవి. కానీ ఎప్పుడూ అవి మాపై పడతాయని అనుకోలేదు. పెద్ద పెద్ద శబ్దాలతో మా ఇళ్లపై బాంబులు కురవడం ప్రత్యక్షంగా చూసిన నేను ఇప్పటికీ రాత్రుళ్లు నిద్రపోలేకపోతున్నాను. పిల్లలు కూడా అదే పరిస్థితుల్లో ఉన్నారు' అని భయం నిండిన కళ్లతో చెబుతోంది. యుద్ధం సంభవించినప్పుడు సరిహద్దు ప్రాంత ప్రజల పరిస్థితుల గురించి ఉరి, కమలకోటె నివాసి మున్నీర్ హుస్సేన్ ఇలా అంటున్నారు. 'మేము సరిహద్దు వాసులం. యుద్ధం జరిగేటప్పుడు దేశంలో అన్ని ప్రాంతాలకు అదొక వార్త. చర్చించుకునే పెద్ద అంశం. కానీ మాకు అది జీవన్మరణ సమస్య. నిలువనీడ కూల్చేసే విపత్తు. కొన్నేళ్లపాటు వెంటాడే భయంకర భూతం'. అని ఆవేదన నిండిన కళ్లతో చెప్పాడు.

## రాజీవ్ రహదారి పై
# రోడ్డు ప్రమాదం..
### లారీ క్యాబిన్ లో చిక్కుకుని డ్రైవర్ మృతి



చిన్నకోడూరు : లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాముని పట్ల రాజీవ్ రహదారి పై బుధవారం చోటుచేసుకుంది. చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణానికి చెందిన వల్లూరి రాకేష్ (26) సిద్దిపేట పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ముక్రమ్ వద్ద లారీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. మంచిర్యాల జిల్లా దేవాపూర్ నుంచి సిమెంట్ లోడుతో వస్తుండగా రాముని పట్ల గ్రామ శివారులోకి రాగానే లారీ అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్ళింది. డ్రైవర్ రాకేష్ కుడి వైపు లారీని స్పీడ్ గా తిప్పడంతో లారీ కిందపడి క్యాబిన్ నుజ్జు నుజ్జు అయింది. అందులో చిక్కుకున్న డ్రైవర్ తలకు తీవ్రగాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాకేష్ మృతి చెందాడు. తండ్రి వల్లూరి కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రైవేటు బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం..




మేడ్చల్ : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మండలం బండ మైలారం నుంచి కొంపల్లికి వెళ్తుండగా ప్రైవేటు బస్సు.. మేడ్చల్ ఐటీఐ వద్దకు రాగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ అప్రమత్తమై వెంటనే రోడ్డుకు పక్కన నిలిపివేశాడు. క్షణాలో మంటలు బస్సంతా వ్యాపించాయి. కొద్ది సమయంలోనే బస్సు దగ్ధమైం ది. బస్సులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే బస్సు దగ్ధమైందని డ్రైవర్ తెలిపారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటన స్థలానికి మేడ్చల్ పోలీసులు పరిశీలించారు. ప్రమాదానికి కారణాలను ఆరా తీస్తున్నారు.

# ఆదనపు పోస్టుల భర్తీ ఇంకా కాలేదు

హైదరాబాద్ : గత ఆరు సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 23 జిల్లాలకు సంబంధించిన కార్యాలయాలలో అదనపు పోస్టులు మంజూరు చేశారు.కానీ వాటిని ఇప్పటి వరకు భర్తీ చేయలేదు.కేవలం పాత వారితో మాత్రమే సర్దుబాటు చేస్తున్నారు.దీంతో ఒక్కో ఆఫీసర్ మూడు,నాలుగు ఆఫీసులకు ఇంచార్జ్లుగా వ్యవహరిస్తున్నారు.కాబట్టి ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా నడవాలంటే పూర్తిస్థాయి అధికారులను నియమించాల్సిన అవసరం ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. విద్యానగర్లోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన నిరుద్యోగులతో, బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు మండలాలకు మున్సిపాలిటీలకు గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 4 పోస్టులను మంజూరు చేసి డైరెక్టర్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించి,వాటిలో గ్రూప్ 1 యాభై శాతం,గ్రూప్ 2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోట కింద ఎన్ని పోస్టులు వస్తాయో లెక్కించి పూర్తి స్థాయిలో భర్తీచేయాలి అన్నారు. ఒకే దఫాలో గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, టీచర్, లెక్చరర్స్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తున్నందు వల్ల మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ సెలెక్ట్ అవుతున్నారు. ఒక అభ్యర్థి అన్ని రకాల 6, 7 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టు ఎంపిక చేసుకుంటాడు.దీంతో మిగతా 5,6 రకాల పోస్టులు మిగిలిపోతాయి. ఇలా కాకుండా వీటిని ఆప్షన్ పద్ధతి, వెయిటింగ్ లిస్ట్ ప్రకారం భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



ప్రజా క్రాంతి, గోదావరిఖని :గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా 100 కంపెనీలు ... 3 వేల ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి సీఎండీ ఎన్. బలరాం.సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రామగుండం 1 ఏరియా గోదావరిఖని లో వచ్చే ఆదివారం (మే 18) న సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి

### నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి సింగరేణి చైర్మన్ మరియు ఎండి బలరాం

స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్ మేళాలు ఇకపై ఇతర ఏరియాలలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాలతో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడుతుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం-1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాలలో కూడా త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

# పెద్దమ్మ గుడి నిర్మాణానికి పదివేల ఆర్థిక సహాయం

కమాన్ పూర్ మే 15.: కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి సుందరం ఫౌండేషన్ ఫౌం డర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి విరాళం కమాన్పూర్ గ్రామపంచా యతి పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఈరోజు 10564/-(పది వేల ఐదు వందల అరువై నాలుగు) రూపా యల నగదును దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇక ముందు ఏ కార్యక్రమాలు చేసినా ఆగ్రామ ఎంపీటీసీగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్గా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఈ సందర్భంగా తెలియజేసారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, మాజీ ఉప సర్పంచ్ పిల్లి రాజు, మాజీ వార్డ్ మెంబెర్ పిట్టల తిరుపతి, దేవునూరి చంద్రమౌళి, ఈర్ల రాయలింగు, చొప్పరి సదయ్య, పిట్టల బాలకృష్ణ, రాచకొండ శ్యామ్ మరియు కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం.



కమాన్ పూర్‌మే 15. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధి ప్రశాంత్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి గణపతి నవగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి పలువురిని నిర్వాహకులు ఆహ్వానించారు. ఇందులో భాగంగా గురువారం కలవచర్ల తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ ఉమ్మడి కమాన్ పూర్ మండల జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి లకు ఆహ్వాన కమిటీ ఆహ్వాన పత్రం అందజేశారు. ఈనెల 17 నుండి 19వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆహ్వానితులు కోరారు. దీనిలో భాగంగా బేగంపేట కల్వచర్ల రత్నాపూర్ పన్నూరు నాగేపల్లి జూలపల్లి తదితర గ్రామాల్లో ప్రజలకు మరియు ప్రజాప్రతినిధులకు నాయకులకు ఆహ్వాన పత్రాలను అందజేయడం జరిగింది.

# ఆత్మనిర్బర్ నిధి రుణాలకు బ్రేక్..

మెదక్, మే 15, :పట్టణ ప్రాంతాలలో చిరు, వీధి వ్యాపారులకు అం దించే ప్రధానమంత్రి స్వనిధి (ఆత్మనిర్భర్ నిధి) రుణాల ప్రక్రియలో ప్రధాన భూమిక పోషించే సైట్ మూడు నెలలుగా పని చేయ డం లేదు. దీంతో స్వనిధి రుణాలు అందడంలేదు. తొలి, మలి దశ రుణాల కోసం ఎదురు చూస్తున్న వీధివ్యాపారులు కొంత నిరాశకు గురవుతున్నారు.మున్సిపాలిటీల్లో చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగించే వీధివ్యాపారులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. 2020 లో కరోనా లాక్ డౌన్ నుంచి ఆత్మనిర్భర్ నిధి పథకాన్ని ప్రారంభిం చింది. ఈపథకం కింద గుర్తించినవీధి వ్యాపారులకు మొదటి విడతలో లబ్దిదారుడికి రూ.10 వేల రుణం అందజేశారు. ఈ మొత్తాన్ని బ్యాంకు ల ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలోజమ చేశారు. చిన్న వ్యాపారులకు ప్రభుత్వం అందజేసే ఈ మొత్తం వారి జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడేది. ఐదేళ్ల కిందట ప్రతి వీధి వ్యాపారికి రూ.10 వేలు ఖాతాలో జమ చేయగా ఈ మొత్తాన్ని ఏడాదిలోపు వడ్డీతో సహా బ్యాంకులకు చెల్లించిన వారికి మళ్లీ రుణం తీసుకోవడానికి వీలు కలిగేది. రెండో విడతలో రూ.20 వేలు అందించగా మూడో విడతలో దానిని రూ. 50 వేలకు పెంచారు. రుణం మొత్తం పెరుగుతూ ఉండ టం, వ్యాపారాభివృద్ధికి తోడుగా నిలవడంతో లబ్దిదారులు రుణం తీసుకోవడానికి మళ్లీమళ్లీ ఆసక్తి చూపుతున్నారు. బ్యాంకర్లు సైతం ఈ రుణాలు సక్రమంగా చెల్లించినవారికి అందించేందుకు ముందుకొ చ్చారు. అయితే గత మూడు నెలలుగా రుణాలు అందించడంలేదు. దీంతో వారు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మనిర్భర్ నిధి పథకం కింద రుణాలు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించి మరీ రుణాలు అందిస్తుండగా ఇటీవల కొత్త పథకం అమలు చేసేందుకు వీలుగా సాంకేతికపరంగా ఆప్షన్ ఇవ్వక పోవడంతో పాతవారితో పాటు కొత్త వారికి కూడా రుణాలు అందించేందుకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు తెలుస్తోంది.కొత్త పథకం అమలు చేసేంత వరకు పీఎం స్వనిధి పథకం నిలిచిపోయినట్లుగానే భావిస్తున్నారు. అయితే వీధి వ్యాపారులకు రూ. 50 వేల వరకు ఇస్తున్న రుణాన్ని చెల్లించిన వారికి దానిని రూ.లక్షకు పెంచాలని పలువురు కోరు తున్నారు. దీంతో ఆర్థిక అవస రాలు తీరడంతో పాటు ఉపాధి పెరిగి జీవన ప్రమాణాలు మరింత పెరగనున్నాయని పలువురు భావిస్తున్నారు. మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీల పరిధిలో మొత్తం సుమారుగా పది వేల మంది వీధి వ్యాపారులు ఉన్నారు. వారిలో తొలి విడతలో రూ.10 వేల రుణం పొందిన వారు సుమారు పది వేల వరకు ఉండగా రెండవ విడతలో రూ.20 వేల రుణం పొందిన వారు ఐదు వేలలోపు ఉన్నారు. మూడవ విడతలో రూ. 50 వేల రుణం పొందిన వారు కేవలం 1500 మంది ఉన్నారని సమాచారం. మూడవ విడత రుణం సక్రమంగా చెల్లించిన వారు ఈసారి రూ. లక్ష రుణం అందజేస్తారేమోనని ఆశగా ఎదురు చూస్తున్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.